ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 252, పేజీలు : 10+4 వెల : 6.50

మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభించిన ప్రధాని 5లో
భారత్ ఆర్థికవృద్ధి 6.8 శాతం మాత్రమే



## సుప్రీం కొత్త చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్!

**నామినేట్ చేసిన ప్రస్తుత సిజెఐ లలిత్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:**దేశ అత్యున్నత న్యాయస్థానానికి కొత్త ప్రధాన న్యాయమూర్తి రాబోతున్నారు. ఆయన 50వ చీఫ్ జస్టిస్ కాబోతున్నారు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ మంగళవారం ఈ మేరకు సిఫారసు చేశారు. నవంబర్ 9వ తేదీన కొత్త సిజెఐ ప్రమాణ స్వీకరాం చేయనున్నారు. జస్టిస్ యుయు లలిత్ వచ్చే నెల 8వ తేదీన పదవీ విరమణ చేయబోతోన్నారు.ఫలితంగాకొత్తసిజెఐ పేరు ను ఆయన సిఫారసు చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తదుపరి సిజెఐగా నియామకం కానున్నారు. ఈమేరకు ఆయన పేరును ప్రస్తుత సిజెఐ యుయు లలిత్ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను జస్టిస్ చంద్రచూడ్ చేతికి అందచేశారు. ఇదే అంశంపై ఆయన కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖకు లేఖ రాయనున్నారు. కొత్త ≫2

# వచ్చేనెల నుంచి ధాన్యం కొనుగోళ్లు

### ధాన్యం సేకరణ, అనుబంధ రంగాలపై సిఎం జగన్ సమీక్ష
### పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ జోక్యం
### నూకల నుంచి ఇథనాల్ తయారీ



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవం బరు మొదటివారం నుంచి ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ఇందుకోసం మొత్తం 3,423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొగా కు రైతులకు నష్టం రాకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుం టున్నామన్నారు,పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ అధికారులు నిరంతరం జోక్యం చేసుకోవాలన్నారు.దీని వల్ల ధరలు పతనం కాకుండా రైతులకు మేలు జరుగుతుం ద న్నారు.బ్రోకెన్ రైస్‌ను ఇథనాల్ తయారీకి వినియోగిస్తామన్నారు. ఇఫ్కో ద్వారా ఒకప్లాంటు, మహీంద్రా ద్వారా మరో ప్లాంటు ఇథనాల్ తయారీ కాబోతుం దన్నారు.ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సాయిల్ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా ఆధునిక పద్దతుల్లో మట్టిపరీక్షలు జరి పించి.నేలకు అనుకూల పంటను సూచిస్తామన్నారు.రాష్ట్రంలో ధాన్యానికి ఎక్కడైన తగిన ధర రాకుంటే వెంటనే సీఎం యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారు.ఈ నెల 17న ఈ ఏడాది రైతు భరోసా రెండో విడుతకు అన్ని విధాలుగా సిద్ధమవుతున్నట్లు సీఎం జగన్ తెలిపారు.ధాన్యం సేకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలపాలపై వ్యవసాయ పౌకసరఫరాలశాఖలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిలోగా రైతుల అథంటికేషన్ పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి పకడ్బందిగా సోషల్ ఆడిట్ కుడా పూర్తి చేయాలన్నారు. నిర్దేశించుకున్న టైంలైన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 14.10లక్షల హెకార్టుల్లో వరి పండించాలని అధికారులు అంచనా వేసారు.అన్న సమయానికే ధాన్యం కొనుగోళ్ళకు రంగం సిద్దం చేస్తున్నామన్నారు.మాయిశ్చరైజర్ మీటరు,అనాలసిస్ కిట్,హస్కిరిమూవర్,ఫోకర్స్,ఎనామెల్ ప్లేట్స్, జల్లించే పరికరాలతో సహా వీటన్నింటిని కుడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో రైతులను మోసగిస్తున్న దళారీ వ్యవస్దను సమూల నిర్మాణం చేస్తామన్నారు.ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి అత్యంత శక్తివంతమైన ఆదాయ వనరుగా వ్యవసాయాన్ని భావిస్తోందన్నారు.ఈ రంగం అభివృద్ధికి వ్యయంతో నిమిత్తం లేకుండా అత్యంత ఉపయుక్తశక్తివంతమైన వ్యవస్దలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్దగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు.ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్ద ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డా యన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్దితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్‌చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్దను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్దితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలాకాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడంజరుగుతుందన్నారు. ఇదంతా కూడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఏలాగు రైతుభరోసా కేంద్రాల్లో ≫2

# వారి కుట్రలు సాగనివ్వం



మంగళవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

### విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదనే వారి పన్నాగం
### ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నారు.
### త్వరలో మీడియా రంగంలోకి వస్తా : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదని కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు సాగుతున్నాయని, టీడీపీతో పాటు ఆ పార్టీ అనుకూల మీడియా ఇష్టానుసారంగా రాతలు రాస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దసపల్లా భూములు, ఇతర భూముల విషయంపై ఇతర విషయాలపై వైఎస్సార్‌సీపీపై దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కాకూడదనే దురుద్దేశంతోనే ఈ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు ఆర్జించాలనే యోచనతోనే ఈ విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేశామని, ప్రభుత్వ నిర్ణయంతో 400 కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. దసపల్లా భూముల విషయంలో బిల్డర్లు, యజమానులు కలిపి అది ప్రభుత్వ భూమికాదని క్లారిటీ ఇచ్చారని, ప్రయివేటు భూమిని 22ఎ నుంచి తీసేస్తే తప్పు ఏముందన్నారు. అక్కడి భూముల్లో 64 మందికి 54 మంది చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారేననిచెప్పారు. ఇందులోనూ బెనిఫిట్ అయ్యింది చంద్రబాబు సామాజికవర్గం వారేనని వివరించారు.విశాఖకు పరిపాలనారాజధాని రాకూడదని టీడీపీ, కొన్ని పత్రికలు కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. వికేంద్రీకరణపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని, కొన్ని పత్రికలు టీడీపీ కరపత్రం కంటే దిగజారిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. ఆయా యాజమానులకు నైతిక విలువలు లేవన్నారు. తనకు విశాఖలోని సీతమ్మధారలో ఒకే ఒక్కప్లాట్ వుందని, అది తప్పా విశాఖలో ఎటువంటి ఆస్తులు లేవని స్పష్టం చేశారు. భూముల కొనుగోళ్ళు, అమ్మకాల్లో తన పాత్ర ఎక్కడ లేదని, తన కుమార్తె కుటుంబం 40ఏళ్ళ నుంచి వ్యాపారంలో వుందన్నారు. ఫార్మా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ అనేక రంగాల్లో వున్నారన్నారు. అమరావతిలో జరిగింది ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని, బ్రాహ్మిణి సంపాదిస్తే బాలకృష్ణది అవుతుందా లేక బ్రాహ్మిణిది అవుతుందా అని ప్రశ్నించారు. తన అల్లుడికి ప్రపంచవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు ఉన్నాయని, దేశంలోని టాప్ 5 కంపెనీలో ఒకటని ఆయన వివరించారు. దసపల్లా భూములపై నిర్ణయం చంద్రబాబు తీసుకోవాలని, అతను తీసుకోలేదు కాబట్టే తాము నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా భూములు విషయంపై, ఇతర విషయాలపై వైసీపీ పార్టీని దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తుందని, విశాఖ రాజధాని ఏర్పాటు కాకూడదనే ఈ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ దాని అనుకూల శ్రేణులు ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమం చేపడుతున్నారని, అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు సంపాదించాలని వారు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై అనేక రాతలు రాస్తూ విజయసాయిరెడ్డి సమాధానం చెప్పాలంటున్నారని, ఆ భూములపై యాజమానులు, బిల్డర్లు ఇప్పటికే సమాధానం ఇచ్చారని స్పష్టం చేశారు. దసపల్లా భూములపై వంద కేసులు ఉన్నాయని, అధికారులపై కోర్టుధిక్కరణ కేసులున్నాయని, అందుచేతనే ప్రభుత్వ పరంగా22ఎనుంచి తీసే చర్యతీసుకున్నామని ఆయన వివరించారు.

**మీడియా రంగంలోకి నేను వస్తున్నా:** మీడియా రంగంలోకి త్వరలో వస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఛానెల్ పెడతున్నానని, ఇంకా పత్రికను కూడా పెడతానని, అవసరమనుకుంటే రియల్ ఎస్టేట్ రంగంలోకి కూడా దిగుతానని ఆయన స్పష్టం చేశారు. ఏ మీడియా వుందని మిడిసిపడుతున్నారో.. అదే మీడియా రంగంలోకి వస్తానని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, అనకాపల్లి ఎంపీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లాఅధ్యక్షులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం బిజెపి ఓబిసి సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

# కుటుంబ పార్టీల వల్ల బిసిలకు అన్యాయం

### రాష్ట్రంలో బిసి మంత్రులకు స్వేచ్ఛ లేదు: సోము వీర్రాజు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బిసి సంక్షేమంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉత్తిమాటలు తప్ప,వారి సంక్షేమానికి ఏమీ చేయడం లేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఒక రోజు పాటు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గోపి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసారు.అనంతరం సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో బిసి సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నదేమి లేదన్నారు.దేశ వ్యాప్తంగా బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేస్తున్న పార్టీ బిజెపి అన్నారు. డినోటిఫైడ్ ట్రైబ్స్ కోసం ప్రధాన మంత్రి 10వేల కోట్ల బడ్జెట్‌ను ప్రతేఖ్యకంగా కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లే బిసిలకు సముచిత గౌరవం దక్కుతోందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్నివర్గాల వారిని అభివృద్ధి వైపు మోడీ తీసుకెళ్తున్నారన్నారు. దేశాన్ని ఆర్థికంగా ప్రపంచంలో 5వ స్థానానికి తీసుకెళ్ళిన ఘనత మోడీదేనన్నారు. నిమ్న ≫2

# 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా'గా ఎపిని ప్రకటించండి



### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ అరాచకాలకు పరిమితి లేకుండా పోయిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆరోపించారు.అధికార,పాలనా వికేంద్రీకరణపేరిట దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఏపీ ప్రభుత్వ విధానాలపై పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే దిశలో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాను ఒక రాష్ట్రంగా మార్చాలన్నారు.ఏపీ సంయుక్త రాష్ట్రాలుగా ప్రకటించాలని పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీ లోని అధికార వైకాంగ్రెస్ పార్టీపై పవన్ కల్యాణ్ ట్వీటరు వేదికగాను,వీడియోల ద్వారాను విరుచుకుని పడుతున్నారు.ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ తనదైన శైలిలో ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ వస్తున్నారు. దేనికీ గర్జనలు? అంటూ ఆయన నిన్న ట్వీటరు వేదికగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ నెల15న అధికార పార్టీ తలపెట్టిన విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఆయన ఎద్దేవా చేసారు,అస్సలు ఈ కార్యక్రమం ఎవ్వరి కోసమని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం కూడ వైకాంగ్రెస్ పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు.ఈ మేరకు ఆయన ట్వీట్‌లు చేశారు. ఏపీని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రగా ప్రకటించాలని పవన్ ఎద్దేవా చేశారు. వికేంద్రీకరణే సర్వతోముఖాభివృద్ధికి మంత్రం అనుకుంటే మూడు రాజధానులే ఎందుకు, 26 జిల్లాలను రాష్ట్రాలుగా ప్రకటించి,26 రాజధానులను ఏర్పాటు చేయమన్నారు. చట్టం,న్యాయవ్యవస్థ,రాజ్యాంగానికి మీరు అతీతం అన్నట్లు భావిస్తుంటారని,అలాగే ప్రవర్తిస్తుంటారని కదా,ప్రజల అభిప్రాయంతో సంబంధం లేదు కదా వీకు ఏ మాత్రం సంకోచించకండన్నారు,రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అమలు చేయంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో పరిపాలన వికేంద్రీకరణ అంటుందోనంటూ నిలదీసారు. ఆయన ట్వీట్‌లపై అధికార వైకాంగ్రెస్ ≫2

# నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో నిధులు పక్కదారి!

### రెండున్నరేళ్లలో రూ. 29కోట్లు స్వాహా!
### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే పాత్రధారి?



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా అక్షరాలా రూ. ఇరవైతొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు (రూ. 29,78, 28,804)నిధుల పక్కదారి పట్టాయి. జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ అవినీతి భాగోతం అంతర్గత ఆడిట్‌లో బయటపడింది. 'పౌరసరఫరాలసంస్థలో పక్కదారి పట్టిన నిధులు' పేరిట వార్త దినపత్రిక ఆదివారం జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురించిన కథనానికి స్పందించిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు, జిల్లా అధికారులు ఈ వైనంపై ఆరా తీయడంతో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఈ భారీస్కామ్‌కు ప్రధాన సూత్రదారి కావడం గమనార్హం. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ నెల)కు సంబంధించి రెండువారాలుగా ఆడిట్ జరుగుతుండగా ఆ సమయంలోనే రూ. 68.79కోట్లు ప్రభుత్వ నిధులు పక్కదారిపట్టినట్లు బయటపడింది. పౌరసరఫరాసంస్ధకు సంబంధించిన అద్దెగోడవున్లకు చెల్లించాల్సిన అద్దె డబ్బులతో పాటు. ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన రవాణాఛార్జీలు వరకు ఈ ప్రబుద్దులు పక్కదారి పట్టించడం గమనార్హం. మొత్తం రూ. 29.78 కోట్లు కొంతవరకు ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా పక్కదారిపట్టగా మరికొంత చెక్కుల రూపంలో పక్కదారిపట్టడం గమనార్హం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, స్టేజ్-2 కాంట్రాక్టర్ వారితో కుమ్మక్కైన కార్యాలయ అధికారులు రూ.లక్షల ≫2

## అధికార లాంఛనాలతో ములాయం అంత్యక్రియలు 2లో



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

# హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**కడప కార్పొరేషన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** రాయలసీమ వాసులు గతంలో రాజధాని కోల్పోయారు ఇప్పుడు హైకోర్టు వస్తే అభివృద్ధి అవుతుంది. కర్నూలులో హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. రాయలసీమ అభివృద్ధి కోసం హైకోర్టు కోసం జేఏసీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. టిడిపి, బిజెపి, సీపీఐలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలని కోరుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకించటం భావ్యం కాదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపి ఎమ్మెల్యేలు రాజీనామాలకు భయపడిపోయామనడం సరైంది కాదన్నారు. రాజీనామాలు చేయడం మాకు కొత్త కాదన్నారు. మంగళవారం కడప నగరంలో వైసిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.లక్ష కోట్లు వెచ్చించినా ప్రయోజనంలేదు. టిడిపి హయాంలో రూ. 15వేల కోట్లు ఖర్చు చేసిన ఏమి నిర్మించగలిగారన్నారు. ఇప్పుడు మరో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒరిగేది ఏమీలేదని తెలిపారు. కొన్ని నెలలుగా వికేంద్రీకరణపై చర్చలో భాంగా కొందరుప్రాంతీయ విద్వేషాలు ≫2

వార్త

మంచివారిలో పోటీ ఎప్పుడూ మంచిదే. భావ చౌర్యం చేసే పోటీ మాత్రం మంచిది కాదు.

-జాన్ లాసెటర్

# చేజారుతున్న శాంతిభద్రతలు!


శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా,మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శాంతిభద్రతలు కాపాడేందుకు పాలకులు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూసినా హోంమంత్రిగా ఎవరు ఉన్నా శాంతిభద్రతల విభాగం ఒక్క సందర్భంలో తప్పా ముఖ్యమంత్రి వద్దనే కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా ఒకటి,రెండు దశాబ్దాలుగా నేరాలసంఖ్య ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతోపాటు సైబర్ నేరాలు కూడా లెక్కకు అందడం లేదు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసం కాదు భయభక్తులు కూడా ఉండాలి. అవి సన్నగిల్లితే హత్యలు,దోపిడీలు ప్రారంభమై అరాచకం ప్రబలుతుంది. ఇటీవల జరిగిన, జరుగుతున్న హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, తదితర నేరాలు చూస్తుంటే చట్టాలన్నా, ఆ చట్టాలను కాపాడే పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. మొన్న కాకినాడ జిల్లాలో ప్రేమను నిరాకరించిందని ఇరవైరెండేళ్ల యువతిని పట్టపగలు అందరు చూస్తుండగా ఒక యువకుడు గొంతుకోసి ఇష్టానుసారంగా నరికి హత్యచేశాడు. ఒక దశలో ఆ యువతి అటూఇటూ కదలకుండా కాళ్లతో తొక్కిపెట్టి కత్తితో గొంతుకోశాడు. ఆ యువతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. పొలాల్లో పనిచేస్తున్నవారు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ యువకుడిని పట్టుకొని చెట్టుకు కట్టేశారు. ఆ యువకుడిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదు. పోలీసులకు అప్పగించమని డిమాండ్ చేస్తున్నాడంటే అర్థం చేసుకోవచ్చు. చివరకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో మొన్న బహిర్భూమికి వెళ్లిన దళిత మైనర్ బాలికపై లైంగికదాడి చేశారు. ఇక రాజస్థాన్‌లో అజీమిర్ జిల్లాలో దళితమహిళను బందీగా ఉంచి సామూహిక అత్యాచారానికి కొందరు కామాంధులు పాల్పడ్డారు. అత్యాచారానికి పాల్పడిన వీడియోను తీసి బయటపెడతామని, డబ్బులు వసూలు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇక జైపూర్‌లో మరో దారుణం జరిగింది. వందేళ్లకుపైగా వయసు ఉన్న వృద్ధురాలి కాళ్లను నరికి వెండి కడియాలు ఎత్తుకుపోయారు. తీవ్ర రక్తస్రావంలో పడివున్న వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి కేసులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.ఇక కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని అనుసరిస్తూ కొందరు హత్యాపరంపరను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా మరెన్ని నిబంధనలు విధిస్తున్నా అవేమీ పని చేయడం లేదు. వెంటాడి ప్రజలందరూ చూస్తుండగానే ఈ రాక్షసకాండ కొనసాగిస్తున్నారు. ఇక రాయలసీమలో ఫ్యాక్షన్ తగ్గినట్టు కన్పిస్తున్నా నిన్న హిందూపురంలో ఇంటిదగ్గర కాపుకాచి కారుదిగి లోపలికి వస్తున్నరాజకీయ నేతను కళ్లల్లో కారం చల్లి దారుణంగా హత్యచేశారు. పల్నాడులో అదేరోజు కారుతో గుద్ది హత్యచేశారని మృతిని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి హత్యలు, అత్యాచారాలు నిత్యం జరుగుతున్నాయి. గతంలో కడప జిల్లాలో వందలాది మంది ప్రజలు చూస్తుండగా పట్టపగలు ఒక వ్యక్తిని మరొక వ్యక్తి కదలకుండా పట్టుకోగా ఇంకొకరు వేటకొడవలితో అత్యంత కిరాతకంగా కర్కశంగా చనిపోయేవరకు నరికి ఆ తర్వాత తాపీగా నడిచిపోయారు. కొందరు ఈ కిరాతకాన్ని వీడియోలో చిత్రీకరించారు. అలా చంపిన నిందితులు నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు.ఈ హత్యలుఫ్రాక్షన్ కారణంగా జరుగుతున్నాయా? మరే ఇతర కారణాలు? ఏదిఏమైనా ఇవి హత్యలే. అందులోనూ ప్రజలు ప్రత్యక్షంగా వీక్షిస్తుండగా నరికి చంపుతున్నారంటే శాంతిభద్రతలు ఎంత భద్రంగా ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. బాధితులు ఎంతటి నేరస్తులైనా నడిరోడ్డులో అంత పాశవికంగా చంపుతుంటే వందలాది మంది వీక్షించారే తప్ప ఒక్కరైనా కాపాడే ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. సాధారణ వ్యక్తులు హత్యకు గురైతే పోలీసులు కేసులు నమోదు చేసుకోవడం, కోర్టుకు పంపడంతో చేతులు దులుపుకుంటున్నారు.అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవసరమైన సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడ నడిబోడ్డులో జరిగిన ఆయేషా కేసు పరిశీలిస్తే దర్యాప్తులోని డొల్లతనమే చెప్పకనే చెబుతున్నది. ఎనిమిదేళ్లు శిక్ష అనుభవించిన తర్వాత ఆ యువకుడికి ఆ కేసుతో సంబంధంలేదనిన్యాయస్థానం తీర్పు ఇచ్చింది నిర్దోషిగా బయటకువచ్చాడు. కానీ అసలు దోషిఎవరు?దర్యాప్తులో ఎందుకు ఇలా జరిగింది? కారణాలేమిటి?కారకులు ఎవరు? అన్నీప్రశ్నలే.ఇలా ఎన్నోకేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇందుకు రాజకీయాలతోపాటు ఎన్నో కారణాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని త్రికరణశుద్ధిగా అమలు చేస్తే ఇవి రూపుమాపడం పెద్దకష్టం కాక పోవచ్చు. అంతేకాని హంతకులను రక్షించడానికి కేసును నీరుగార్చడానికి అధికారులు తమ చదువును, తెలివిని అధికారాన్ని ఉపయోగిస్తే శాంతిభద్రతలు ప్రశ్నార్థకంగా మారుతాయి. ఈ నేరాల పరంపర ఇలా కొనసాగుతూనే ఉంటుంది.

పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం. జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.



జె.హావెన్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

# ప్రజావాక్కు

## ప్రాథమిక పాఠశాలలకు గదుల కొరత

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాథమిక పాఠశాలలు, గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నవి.ప్రాథమికపాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో మండలాల్లో దాదాపుగాప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు సరిపోయేవిధంగా తరగతిగదులు లేకపోవడంతో చెట్ల కింద ఆరుబయట విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితి దాపురించింది. ప్రతి యేటా బడ్జెట్లో విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినా ప్రాథమిక పాఠశాల రూపురేఖలుమారడంలేదు.అనేకప్రాథమిక పాఠశాలలో కరోనా అనంతరం విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగింది. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం వలన విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు కూడా సతమతమవుతూ ఒక గదిలోనే ఐదు తరగతులను కూర్చుండబెట్టి విద్యాబోధనగావిస్తూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల జాబితాలను సేకరించి ప్రతి తరగతికి ఒక్కో తరగతి గది ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

## దొందుదొందే

పది సంవత్సరాల పాటు దేశాన్ని పట్టి పీడించే జన జీవనాన్ని అతలాకుతలం చేసిన యుపిఏ పాలనను మరచిపోవడం దేశ ప్రజలకు సాధ్యంకాదు. వారికి సంబంధించినంతవరకు అది వారికొచ్చిన పీడకల.పీడకలలు మళ్లీమళ్లీ రావాలని వారు కోరుకోలేదు. కాని వెనువెంటనే ఎన్డీయే రూపంలో మరింత భయంకరమైన పీడకల వారి ప్రమేయం లేకుండానే వచ్చేసింది. ఆ కల ప్రజలకు భరించలేనంత బాధ కలిగించింది. ఆ బాధ మళ్లీ కలగకుండాఉండాలంటే 2024ఎన్నికలలో ఈ రెండుకూటములు ఓడిపోవాలి. పేద ప్రజలకు మంచి చేయగల ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటుకావాలి.అలాకాక బిజెపి, కాంగ్రెస్‌లలో ఏ ఒక్క పార్టీ అధికారాన్ని చేపట్టినా ప్రజలకు కష్టాలు తప్పవు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెలసకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్న పరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం.పండుగలు జరుపుకోవాలంటే ఒకటోతారీఖున జీతాలు పడితేనే కుటుంబ సభ్యులందరితో ఆనందంగా జరుపుకునే వేడుక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలు ఇస్తే ఉద్యోగులకు ఊరట.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

## భారంగా ఆలయ సేవా రుసుములు

కుటుంబ సభ్యులందరూ ప్రతి యేడాది తమ ఇష్ట దైవాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం పరిపాటి.కరోనా కారణంగా రెండేళ్లపాటుపుణ్యక్షేత్రాల సందర్శనకుదూరమైన భక్తులు ఇప్పుడు తీర్థయాత్రలకు క్యూకడుతున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో దేవాలయ అధికారులు ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు అన్వేషిస్తున్నారు.వివిధ రకాల సేవలను రెట్టింపు చేసేశారు. ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, వాహన పూజలు, తలనీలాల టికెట్ ధరలు భారీగా పెంచేశారు. వసతి గదుల రుసుము, వాహనాల టోల్‌గేట్ రుసుములు రెట్టింపయ్యాయి. పూజా సామాగ్రి ధరలు కూడా పెరిగాయి. ఇటీవల ఆర్టీసీ బస్సుఛార్జీలు కూడా భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## హరిస్తున్న పౌరుల హక్కులు

రాజకీయంలో పాలకులు పార్టీలపరంగా ప్రజామోదాన్ని బట్టి ఎన్నుకోబడుతుంటారు. ఆయా పాలకులు వారి పార్టీ అధిష్టాన సిద్ధాంతాలకు,ఒడంబడికలకు,అభిమానానికి కట్టుబడిఉంటారు. ప్రజలకందే సదుపాయాలపై పార్టీల సిద్ధాంతాల ప్రభావముండదు. ఆ ప్రాంతంఅభివృద్ధికి ఎవరు కృషి చేస్తే వారిని ఆయా ప్రాంత వాసులు కనీస కృతజ్ఞతతో అభిమానించి ఆనందిస్తుంటారు. చెడుజరిగితే అదే పంథాలో పుంఖానుపుంఖాలుగా విమర్శలు కూడా గుప్పిస్తుంటారు.ఇవి పౌరులఅభిప్రాయాన్ని వ్యక్తం చేసే కనీస హక్కులు. ఈ భావాభిప్రాయ వ్యక్తీకరణ పౌరునిది కాని పార్టీదికాదు.వీలుంటే మంచిచెడులు వివరించి ఆకట్టుకోవాలితప్ప రాజకీయ ప్రమేయంతో పార్టీలకంట గట్టుకొని బెదిరింపులకు పాల్పడితే పౌరుల హక్కులు హరించినట్లే. ఇది విజ్ఞులు, మేధావివర్గం గ్రహించగలిగి ముందుకు సాగాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## క్రీడా మైదానాలు ఉండాలి

నేడు కొన్ని పాఠశాలలు,కాలేజీలు కేవలం విద్యాబోధనకు మాత్రమే ప్రాముఖ్యం ఇస్తూపిల్లల శారీరకఆరోగ్యం మీద దృష్టిపెట్టడం లేదు. ఇదివరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్యాయమా తరగతులుండేవి. అందువల్ల పిల్లలు శారీరకంగా కూడా దృఢంగా ఉండేవారు. నేడు విద్యాసంస్థలు కూడా ఈ విషయం మీద దృష్టిపెట్టాలి. తల్లిదండ్రులు కూడా క్రీడామైదానాలు ఉన్న స్కూళ్లు, కాలేజీలలో తమ పిల్లలని చేర్పించాలి. విద్యతోపాటు పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉప ఎన్నికల్లో ఉచితాల ఉప్పెన రానున్నదా?

వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలికకాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి.

డా॥చాగంటి బుచ్చయ్య

మునుగోడులో ఉప ఎన్నికల అలజడి ముంచుకొస్తున్నది. ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షిక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి జీవకర్ర లాంటివి. గత కాలపు ఎన్నికల్లో వినవచ్చిన ఆదర్శాలు అటకెక్కినాయి. సిద్ధాంత, రాద్ధాంతాలు కనుమరుగయినాయి. తదనంతర కాలపు ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సమాలోచనలలో ఎన్నికల హామీల పత్రాలు అలరారుతుండేవి. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధికోసం వివిధ పార్టీలు చేపట్టిన చర్యలు ప్రముఖ చర్చనీయాంశంగా ఉండేవి. ప్రస్తుతం ఇవన్నీ చారిత్రక సత్యాలుగా మారాయి.కాగా ప్రస్తుతం ఎన్నికల తరుణంలో అన్నిపార్టీలు తమఎన్నికల ప్రణాళికలను ప్రకటించడం ఆనవాయితీగా మారింది.వీటన్నింటిలో జనాకర్షణ పథకాలే ప్రముఖంగా ఉంటున్నాయనేది నిర్వివాదాంశం. ఒకవైపు దేశవ్యాప్తంగా ఉచితాలను నిలిపివేయాలని అటు సుప్రీంకోర్టు, ఇటు ఎలక్షన్ కమిషన్ సూచనలు చేస్తుంటే ఈఅంశాన్ని పెడచెవినపెట్టి అనేకనూతన ఉచితాలను పంచడంలో పార్టీలు ఒక దానితో మరొకటి పోటీపడుతున్నాయి. ప్రజల తక్షణ అవసరాల కోసం లక్షలకొద్ది ప్రజాధనాన్ని ఏరులుగా పారిస్తున్నాయి.పార్టీలన్నీ జనాకర్షణ పథకాలే జయకేతనాలని భావిస్తున్నట్లు ఉంది. ఆరునూరైనా, అవాంతరాలెన్ని ఎదురైనా జనాకర్షక విధానాలు అప్రతిహతంగా కొనసాగిస్తామని అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నాయి. ఫలితంగా రాష్ట్రప్రగతి కోసం పనిచేస్తాం, ప్రగతి సాధిస్తాం వంటి మాటల స్థానంలో ఇచ్చుకోవడం, పుచ్చుకోవడం అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని గమనించాలి. పార్టీలన్నీ వనరులను దృష్టిలో పెట్టుకొని వాగ్దానాలు చేయాలని, వనరుల దన్నులేని వాగ్దానాలు నీటి మీద రాతలేనని, పార్టీన్ని ఎడాపెడా జనాకర్షణ పథకాలను చేపట్టడంలో పోటీపడితే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రగతి పథకాలకు వనరుల కొరత ఏర్పడే ప్రమాదముందని, పర్యావసానంగా ప్రజల వద్దనుండి వసూలు చేసిన పన్నులు పంపంకాలకు, అప్పులతో అభివృద్ధికికృషి చేయాల్సిన అగత్యం ఏర్పడింది. దీర్ఘకాలికంగా రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టక తప్పని స్థితి దాపురిస్తుందని హెచ్చరిస్తున్న వారున్నారు. సిద్ధాంతాలు దీర్ఘకాలిక విధానాల కంటే తాత్కాలికంగా లబ్ధిని చేకూర్చే విధానాలు పథకాల ద్వారా నేడు ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నంలో రాష్ట్రంలోని పార్టీలు నిమగ్నమై ఉన్నాయి. ఒక్కొక్క పార్టీ ఒక్కటికి బదులుగా రెండు మూడు హామీ పథకాలను విడుదల చేయడం మరింత ఆసక్తికరమైన అంశంగా భావించాలి. ఎన్నికలు రాగానే పార్టీలన్నీ కొత్త ప్రణాళికతో వాగ్దానాల జడివానలతో ఓటరు ముందుకు వస్తున్నాయి. గెలిచిన తరువాత హామీల తీరు హామీలదే. ప్రభుత్వం తీరు ప్రభుత్వానిదే. నిబద్ధత, చట్టబద్ధత లేని ఈవాగ్దానాలు ఏమైనాయని వెనక్కి తిరిగి ఆలోచించే తీరిక, ఓపిక అధికార పార్టీకి కొరవడుతున్నది. వీటిని గురించి ఓటు వేసిన ఓటరు కానీ, ఎన్నుకోబడిన నాయకుడు గాని వైరిపక్షంగాని పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ ఎన్నికలొస్తేనే వాగ్దానాల గొడవ వాటికి గుర్తొస్తుంది. కాగా మతిమరపు మానవ లక్షణమైనందున పాత వాగ్దానాలకు నీళ్లొదిలి కొత్త నినాదాలతో మళ్లీ ఓటరు ముందుకు రాగలుగుతున్నాయి.నిలదీసే చైతన్యంగల ఓటర్లు లేనంతవరకు పార్టీలు నింపాదిగా పబ్బం గడుపుకోగలుగుతున్నాయి. ఎన్నికల బరిలో విజయసాధన కోసం సబ్సిడీలను సాధానాలుగా ఎంచుకుంటే జనాకర్షణ పథకాలే జాతీయవిధానాలుగా మారే ప్రమాదమున్నది. ఒక్క మాటలో పార్టీలన్నీ జనాకర్షణ పథకాలపైనే జైత్రయాత్ర కొనసాగించడానికి యత్నిస్తే రాష్ట్రంలో ముందుతరాల వారికి మనం ఇచ్చేది అప్పులతో కూడిన అంధకారబంధమైన రాజకీయ వారసత్వమే తప్పవేరొకటి కాదని గ్రహించాలి. ఈ నేపథ్యంలో తక్షణ అవసరాలను సమకూర్చడం ద్వారా అందలమెక్కాలనే విధంగా పరిణామం చెందిన పార్టీల నాయకులు ప్రవృతిని మరింత విశ్లేషించాల్సిన



అవసరం ఎంతైనా ఉంది. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడి దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నాం కాని ఆర్థిక ప్రజాస్వామ్యం లేని రాజకీయ ప్రజాస్వామ్యం నిరర్ధకం అని గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు. ఫలితంగా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే ప్రయత్నాలు ప్రారంభించాము. ప్రణాళికలే దేశ ప్రగతికి సిసలైన మార్గమని నెహ్రూ నమ్మారు. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల ప్రగతికి పటిష్టమైన పునాదులు వేయడం జరిగింది. 1955లో కాంగ్రెస్ సామ్యవాదరీతి సమాజస్థాపనే తన లక్ష్యమని తీర్మానించింది. సంక్షేమ రాజ్యస్థాపనే ప్రభుత్వ ధ్యేయమైనప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు, జనాకర్షణ పథకాలకు మధ్య స్పష్టమైన తేడాను నాటి ప్రభుత్వం గుర్తించిందని గమనించాలి. నెహ్రూ అనంతరం దీర్ఘకాలం దేశపాలనా భారాన్ని నిర్వహించిన ఇందిరాగాంధీసంక్షేమ రాజ్యస్థానకు తోడ్పడే ఆదేశసూత్రాల అమలుకే అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. సంక్షేమ రాజ్యసేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంకోసం ఆమె ఎంతో కృషి చేశారు. కాగా 1975 జులైలో ప్రవేశపెట్టిన 20సూత్రాల పథకంలో జనాకర్షణ పథకాలు లక్షణాలు కొన్ని గోచరించాయని గమనించాలి. 1977లో ఓటమి, 1980లో తిరిగి అధికారంచేపట్టిన తర్వాత పథకాలలో బలహీన వర్గాలకు రుణసహాయం, ఇళ్లస్థలాల పంపకం, పౌష్టికాహార సరఫరా పథకం వంటివి నూతన 20 సూత్రాల పథకంలో స్థానం సంపాదించుకున్నవి. తదనంతరపు గరీబీ హటావో నినాదం ప్రజాభిమానాన్ని చూరగొని జనాకర్షక పథకాలు చేపట్టడానికి తెర లేపిందనవచ్చు. కాగా 1984లో అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల అమలుకే అధిక ప్రాధాన్యతనను ఇచ్చింది. కాగా కాంగ్రెస్‌పార్టీ దేశంలో అనేకరాష్ట్రాలలో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందగలిగింది. కానీ తమిళనాటుమాత్రం పొందలేకపోయిందని గమనించాలి. కారణం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు చేపట్టిన జనాకర్షణ పథకాలు జనాదరణకు నోచుకోవడమే. మధ్యాహ్నభోజన పథకాన్ని అక్కడి ప్రజలు మహాప్రసాదంగా భావించారు.బడిపిల్లలకు భోజన పథకం సబ్సిడీ బియ్యం ఉచిత దోవతులు, చీరల పంపకాలతో ప్రారంభమై నేడు టి.వీలు, ల్యాప్‌టాప్‌లు పంచేదశకు జనాకర్షణ పథకాలు చేరుకున్నాయి. తమిళనాడులోని జనాకర్షణ పథకాల పట్ల జనానికి ఉన్న ఆకర్షణను పసిగట్టిన ఎన్టీరామారావు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం సాధించిన తిరుగులేనివిజయాల్లో ఈపథకాలే ప్రముఖ పాత్ర వహించాయనేది జగద్విదితమే. తదనంతరం ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో సబ్సిడీలరద్దు, స్వావలంబనమే ముద్దు అనే నినాదం తెరపైకి వచ్చింది. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి కనీసం రెండు పూటల అన్నానైనా అందివ్వాలనేదే తమ సబ్సిడీ విధానం వెనుక ఉన్న తాత్విక పునాది అని నాటి ప్రభుత్వం తమ విధానాలను సమర్థించుకున్నది. కాగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మొదటి ముందస్తు ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటాపోటీగా జనాకర్షణ సేద్యంతో ఓట్ల పంట పండించడానికి ప్రయత్నించాయి. అణగారిన వర్గాలను ఆదుకోవాల్సిన అవసరమున్నప్పటికి ఓటర్లలో ఉచిత వరాల పట్ల మొగ్గుచూపే మనస్తత్వం దీర్ఘకాలంలో అభిలషణీయమైన విధానం కాదనేవారున్నారు. ఇటువంటి విధానాలు ప్రజలలో పరాతీనత భారాన్ని పెంచుతాయని 'చేపలు పట్టడం నేర్పడానికి బదులుగా చేపలను పట్టి ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నది. అనుత్పాదక పథకాలపై పెట్టే ఖర్చు ఆ తరువాత ఆర్థిక వ్యవస్థను గుదిబండలా తయారు చేస్తుందని అంటున్నారు. వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలిక కాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి. ●

# తెలుగుభాషను బతికించుకోవాలి!


సి.హెచ్.ప్రతాప్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా సంస్కృతుల పరిరక్షణ దిశగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నది నిర్వివాదాంశం. తెలుగు భాషా సంఘాన్ని పూర్తిగా పునరుద్ధరించి వాటికి నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించి, పర్యవేక్షణకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. అధికారికంగా అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ప్రముఖ తెలంగాణ కవుల అముద్రిత రచనలను ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వెలుగులోనికి తీసుకురావడం,తెలంగాణ కవులు,కళాకారులను గౌరవించి వారికి గౌరవ వేతనాలను అందించడం,కాళోజీ ,దాశరథిల పేరిట ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం,ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టడం, తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ పునః ప్రారంభం వంటి చర్యలద్వారా రాష్ట్రప్రభుత్వం తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే చర్యలు చేపట్టింది. రాష్ట్రప్రభుత్వం నుండి తెలుగు భాష,సాహిత్య పరిరక్షణకు మరిన్ని క్రియాశీలక చర్యలు ఆశిస్తుండగా,ఈవిద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం తెలుగు భాషాభిమానులకు కొరుకుడు పడని విషయం అయింది. ఎందరోవిద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మాతృభాషలోనే కనీసం పదవ తరగతి వరకు విద్యాబోధనసాగాలని సూచిస్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రపంచ దేశాలలో కూడా ఎన్నో విస్తృత పరిశోధనలు జరిగాయి. అబ్దుల్ కలాం, శ్రీనివాసన్ రామానుజం, స్వామినాథన్, ఆర్‌కె మీనన్, సర్వేపల్లిరాధాకృష్ణన్,ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు మాతృభాషలోనే చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం తెలుగు భాషాభిమానులకు మింగుడుపడని విషయం. పాశ్చాత్య సంస్కృతి వేగంగా చొచ్చుకొస్తున్న వేళ తెలుగు భాష కాస్తంతైనా బతికిబట్టకట్టగలుగుతోంది అంటే అదిప్రభుత్వ పాఠశాలల దయ వలనే. ప్రాథమిక స్థాయిలో తెలుగులోనే విద్యాబోధన జరిగేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాదీపం ఆరిపోకుండా ఉండాలంటే కనీసం ప్రాథమికోన్నత స్థాయి వరకైనా తెలుగు మాధ్యమంలోనే చదవాలని నిబంధన రావాలి. అంతేగాక ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయిలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ఎంచుకునే అవకాశాన్ని రద్దు చేయాలి. విద్యార్థులందరూ విధిగా తెలుగునే చదివి తీరాలనే నిబంధన పెట్టాలి. తెలుగును 'ద్వితీయ భాష' అని పిలవడమే ఎంతో అసహ్యంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ద్వితీయ భాష కావడం ఏమిటి? ఎక్కడి నుంచో వచ్చిన ఆంగ్లం ప్రథమ భాష కావడం ఏమిటి? ఇది మనల్ని అవమానించుకోవడం కాదా? ఈ తీరు మారాలి. జాతి జనులలో తెలుగుభాషా పునాదులు గట్టిపడాలంటే ప్రాథమిక పాఠశాలలోనే తెలుగు భాషా ఉపాధ్యా యులను నియమించాలి. అలాగే భాషాభివృద్ధికి కృషిచేయడానికి తెలుగు భాషకు ఒక మంత్రిత్వశాఖను కేటాయించాలి.అధికార భాషా సంఘానికి కూడా హైకోర్టుకున్న అధికారాలను ఇవ్వాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలుపర్చకపోతే జరిమానాలు విధించే అధికారం, శిక్షలు వేసే అధికారం, ఉద్యోగులను సస్పెండ్ చేసే అధికారం అధికారభాషా సంఘానికి ఉండాలి. అప్పుడు కాని తెలుగు భాష అమలు సవ్యంగా సాగదు. త్వరగా అంతరించిపోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో రెండేళ్ల క్రితమే హెచ్చరించినా మాతృభాషను పరిరక్షించుకోవడానికి చేస్తున్న కృషి అతిస్వల్పం. 2020 నుండి నేటివరకు నిరాదరణ కారణంగా ఉన్నో దిన, వార, పక్ష, మాస పత్రికలతోపాటు చాలా ఆన్‌లైన్ పత్రికలు మూతపడినట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ప్రసార మాధ్యమాలు, సినిమాల ద్వారా తెలుగు భాష దారుణంగా ఖూనీ అవుతోంది. స్కూళ నుండి తెలుగు నెమ్మదిగా మాయమవుతూ పరభాషలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. తెలుగువారి ఇళ్లలో తెలుగు తప్ప ఇతర భాషలే వినవస్తున్నాయి. తెలుగు భాషకు నిస్సందేహంగా ప్రమాద ఘంటికలు మొగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు వారందరూ త్వరగా మేల్కొని భాషను బతికించుకునే ప్రయత్నం చేయాలి. ●

# ఆత్మహత్యల్లో కూలీలే అధికం!

రావుశ్రీ

జాతీయ నేర రికార్డ్స్ బ్యూరో (యన్.సి.ఆర్.బి) 2021 నివేదిక ప్రకారం దేశంలో 2021లో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అని తెలిపింది. వీరిలో 42,004 మందిరోజువారీ కూలీలే ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ఆత్మహత్యల సంఖ్యలో 2014లో 12 శాతంగా ఉన్న రోజువారీ కూలీలు నేడు అనగా 2021 నాటికి 25 శాతం ఉండుట దేనికి సంకేతం?ఒకపక్క సెనెక్స్ నిఫ్టీ సూచికలు పైపైకి, మిలియనీర్ల సంఖ్య వేల సంఖ్యలో పెరగడం, జిఎస్టీ వసూలు ప్రతి నెలా లక్ష రూపాయలు పైబడి ఆర్జించుట, బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను పక్కకు నెట్టి మనదేశం ముందుకు వెళ్లడం పైకి చూడడానికి, మాధ్యమాల్లో ముందు వరుసలో ఉండుట చూస్తూ ఉంటే మన అభివృద్ధి మేడిపండు చూడ మేలిమై ఉండు అనే చందంగా ఉంది అని అనుటలో సందేహం లేదు.కనీసం రోజుకు ఒక పూట తిండి లేని జనం కోకొల్లలుగా ఉన్నారు. ఆకలి కేకలు, పోషకాహార లోపంతో దేశంలో సగం మంది జనం ఆక్రందన చెందుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లేకపోవడం. నిరుద్యోగం రోజురోజుకు సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. అధిక ధరలు, నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నాయి. దీనికి తోడు గత రెండు సంవత్సరాలు కొవిడ్ కారణంగా పలు పరిశ్రమలు, నిర్మాణ రంగం కుదేల్ అయింది. రోజువారీ పనులు 'ఈవెంట్ ఇండస్ట్రీ' పర్యాటకరంగం వంటివి అన్‌స్కిల్ వర్కర్లకు,సెమీ స్కిల్డ్ వర్కర్లకు పని కల్పించేవిగా ఉండేవి. ఈ కరోనా కాలంలో లాక్‌డౌన్, కర్ఫ్యూలతో మొత్తంవ్యవస్థ చిందరవందరగా మారి, వలస కూలీల బతుకులు దుర్భరం అవుతున్నాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆఖరి శరణ్యంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. క్రెడిట్ కార్డులు వినియోగం, లోన్‌యాప్‌లు వాడుతూ తిరిగి చెల్లించే పరిస్థితి లేక వందల కొద్దీ ప్రజలు బతుకులు ముగించుట మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. 2021 ఆత్మహత్యల విశ్లేషణ చేస్తే 25.6 శాతం మంది డైలీ వేతనజీవులే (రోజువారీ కూలీలే), 14.1 శాతం గృహిణులు, 12.3 శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారు, 9.7శాతం వేతనజీవులు, 8.4శాతం నిరుద్యోగులు, ఎనిమిది శాతంస్టూడెంట్స్, 6.6 శాతం రైతులు, 0.9 శాతం పదవీ విరమణ చేసిన వారు, మిగిలిన 14 శాతం ఇతర వర్గాలకు చెందినవారు. సాక్షాత్తు దేశరాజధాని న్యూఢిల్లీలో ఒక సెంటర్ వద్ద ఉదయాన్నే 200 మంది పనుల కోసం గుమిగూడి ఉంటారు. కేవలం ఒకరికి లేదా ఇద్దరికి మాత్రమే పని దొరుకుతుంది. మిగిలిన వారంతా నిరాశతో వెనుదిరుగుతారు. ఆకలితో పడుకుంటున్నారని తెలిపారు. వారానికి కనీసం రెండు రోజులు



కూడా పని దొరకడం లేదు అని తెలిపారు.కొవిడ్ అనంతరం కూడా నేటికీ అన్ని రంగాలు పూర్తిస్థాయిలో పని ప్రారంభం కాలేదు. అదే సమయంలో స్వస్థలాలకు వెళ్లిన వలస కార్మికులు తిరిగి రాలేదు. దీంతో వ్యవసాయ రంగంలో పనులు చేయడం వల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం పడగ విప్పింది. కష్టానికి తగ్గ వేతనాలు రాక, కుటుంబాలు పోషించడం కత్తిమీద సాములా తయారైంది. దీంతో పిల్లలు చదువులు కొండెక్కినాయి. వివిధ రకాల అనారోగ్యాలు, తల్లిదండ్రుల సంరక్షణ వేతన జీవులపై పెనుప్రభావం చూపుతూ, నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 32 శాతం కుటుంబ సమస్యలతో, ముఖ్యంగా ఒడిషాలో 4,033 మంది అతి ఎక్కువగా కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అనారోగ్యంతో ఎక్కువగా ఆత్మహత్య చేసుకున్న వారు పంజాబ్, సిక్కింలో అధికంగా ఉన్నారు. మొత్తం ఆత్మహత్యల్లో ఎక్కువగా 1,09,749 మంది వివాహితులు. మహారాష్ట్రలో అధికంగా 22,207 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. నూటికి 72 శాతం పురుషులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదే సమయంలో మహిళలు 27 శాతం ఉంటున్నారు. 2020 నుంచి 2021 నాటికి 7.2 శాతం ఆత్మహత్యలు పెరిగాయి అని నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద అర్హులైన వారికి ప్రభుత్వాలు ఆహార ధాన్యాలు ఇవ్వడం ద్వారా కొంతమంది బతుకులు సజీవంగానే ఉన్నా 2011 సెనెక్స్ జనాభా లెక్కల ప్రకారం ఇచ్చుట వలన ఈ దశాబ్దకాలంలో పెరిగిన జనాభాకు సరిగా అందకపోవడంతో ఆకలి బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. జెయన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ రోజువారీ కూలీల బతుకులు చిందరవందర అయ్యాయి అని, నిర్మాణరంగం కుదేల్ అవుటచే పనులు దొరక్క వీరి జీవితాలు దుర్భరం అవుతున్నాయి అని తెలిపారు.కేవలం ఈ ఏప్రిల్-జులై నెలల మధ్య కాలంలో నిర్మాణ రంగం 15శాతం వేగం మందగించింది. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం అమలు చేసి ప్రతీ ఒక్కరికీ పని కల్పించాలి అని పలువురు పేర్కొంటున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి వంటి పథకాల ద్వారా ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలను బలోపేతం చేయాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. పైపై అభివృద్ధి సూచికలు చూసి మురిసిపోకుండా, వాస్తవంగా దేశంలో ఉన్న పేద మధ్యతరగతి సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులు గుర్తించి, వారి అభివృద్ధికి కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. ప్రజల అందరికీ సామాజిక, ఆర్థిక భద్రత అందించడానికి ఇకనైనా పటిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. పన్నుల వ్యవస్థ పునఃసమీక్ష చేయాలి. స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్యవ్యవస్థ నిర్మించడమే నేటి పాలకుల భుజస్కంధాలపై ఉన్న అత్యంత ప్రాధ్యాత కలిగిన అంశం. దేశ శతాబ్ది ఉత్సవాల నాటికైనా భారత ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడానికి నేటి పాలకులు కంకణం కట్టుకోవాలి. అదే అందరి ఆశయం కావాలి. ●

## రావులపాలెంలో భారీ వర్షం - స్తంభించిన జనజీవనం



రావులపాలెం, అక్టోబరు 11 (ప్రభాతవార్త) : గత నాలుగు రోజులుగా మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో పలుచోట్ల రోడ్లు చిద్రమై బురదమయం గా మారాయి, డ్రైనేజీ లలోని చెత్త చేదారాలు రోడ్లపైకి చేరి గుర్గంధం వెదజల్లుతుంది. రావులపాడు, దేవరపల్లి, గోపాలపురం, పొడగట్లపల్లి, ఈతకోట, వేదిరేశ్వరం, పోలవరం, కొమరాజులంక పలు గ్రామాలలో పల్లపు ప్రాంతాలలో వర్షం నీరుచేరి స్థానికులు నానా అవస్థలు పడ్డారు. వర్షం నీరు చేరడంతో పంట పొలాలు నీట మునిగాయి. సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి వర్షం అడ్డురావడంతో తమ పంట పొలాలు పురుగు, దోమ, తెగుళ్ల బారిన పడి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలపరిధిలో 8.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏ.ఎస్.ఓ సత్యనారయణ తెలిపారు. ఇదిలా వుంటే మంగళవారం రావులపాలెం లో గంటపాటుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి రావులపాలెంలో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి, రైతు బజార్, శివాలయం వీధి, బస్టాండ్, ఇందిరా కాలనీ వంటి పలు ప్రాంతాలు చెరువులను తలపించాయి.

## కోటేశ్వరరావు సిద్ధాంతికి ఘన సన్మానం



మామిడికుదురు. అక్టోబర్11 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అసోసియేట్ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసి నేడు జగ్గన్నపేట స్వగ్రామానికి విచ్చేసిన ప్రముఖ సిద్ధాంతి కారుపర్తి కోటేశ్వరరావుకు మంగళవారం పూర్ణ కుంభం తో ఘనంగా స్వాగతం పలికారు. తాటిపాక సెంటర్ నుండి జగ్గన్నపేట శ్రీ వీరభద్రస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. ఆలయం వద్ద దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. సంఘ ప్రతినిధులు కాశి న ప్రసాద్, జాన ధర్మారావు, కడి వెంకట శ్రీనివాసరావు, కారుపర్తి ప్రసాద్, కొండా సూరిబాబు, బిళ్ళ భవర్రాజు, బళ్ల సత్యనారాయణ, జాన పాలాక్షుడు, యక్కల మోహన్ బాబా, పిచ్చుక భద్రరావు, చింతా శ్రీను, బిళ్ళ గణపతిరావు, కాశిన రాము, కారుపర్తి శివ శ్రీనివాస్, జాన తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## మారహదారికి మోక్షం కలిగించండిమహాప్రభో



కోరుకొండ అక్టోబర్ 11 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం కాపవరం గ్రామ శివారులో ఉన్న గణేష్ నగర్ ప్రజలకు సరైన రహదారి లేక పలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామవాసి పల్లా వెంకటనాయుడు పేర్కొన్నారు. 2008లో గణేష్ నగర్ కాలనీ నిర్మాణం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలో ఉన్న సమస్యల్ని పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని అన్నారు. గణేష్ నగర్ నుండి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారిని కలుపుతూ నిర్మించిన గ్రావెల్ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా తయారైందని గత తెలుగుదేశంప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారని, ప్రస్తుత ప్రభుత్వం మూడు సంవత్సరాలు కావస్తున్న ఈ రోడ్డు సమస్య తీర్చలేదని అన్నారు. చినుకు పడితే చిత్తడిగా తయారై నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందనిఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సీతానగరం మండలం ముగ్గళ్ళ నుండి కాపవరం వెళ్లే రహదారిలో గణేష్ నగర్ సెంటర్ నుండి బ్రహ్మ లింగం చెరువు వరకు రహదారిలో ఒకవైపు లోతుగామట్టితవ్వి ఉ ండడంతో రెండు వాహనాలు తప్పించుకునే అవకాశం లేకుండా ఉ ందని దానివలన పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉ న్నాయని, త్రవ్విన మట్టిని మళ్లీ దానిలో నింపారని, ఈ రెండు సమస్యలను ప్రభుత్వం అధికారులు స్పందించి పరిశీలించి రోడ్డు నిర్మాణాలు త్వరగా అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే గణేష్ నగర్ నుండి బయట ప్రాంతానికి వెళ్లాలంటే చీకటి పడితే అంధకారంగా ఉంటుందని కనీసం వీధిలైట్లు వెలగకుండా ఉన్నాయని వారు తెలిపారు.

## ఆత్రేయపురం సత్యసాయి సేవా కేంద్రం లో ఉచిత కంటి వైద్య సేవశిబిరంలో 2 వందల మందికి సేవలు.



ఆత్రేయపురం, అక్టోబర్ 11( ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం లో గల సత్యసాయి సేవా కేంద్రంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం వైద్య బృందం ఆధ్వర్యంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, సేవలు అందజేశారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు, సాంకేతిక సిబ్బంది 72 మంది కంటి రోగులకు కంప్యూటర్ ద్వారా తలపోటు పరీక్షలు, సత్వారం పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే ఈ శిబిరంలో. 33 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అలాగే మరో ఆరుగురికి కాట్రాక్ట్ ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ వేపకాయల రామారావు, సేవాదళ్ సభ్యులు పేపకాయల సురేష్, పేపకాయల మురళి, కొవ్వూరి వివేకానంద రెడ్డి, నడింపల్లి రామకృష్ణ రాజు, ముదునూరి నారాయణరాజు, మంతెన బదరీ నారాయణ వర్మ, మన్యం వర్ధన రావు, ఆకివీటి లక్ష్మి, భవాని, ముదునూరి విజయ తదితరులు సహాయ సహకారాలు సేవలు అందజేశారు.

## జడ్డంగిలో పెట్రోల్ బంక్ స్థలాన్ని ఐ. ఓ.సి అధికారులు పరిశీలన



రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త : జడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే రెవెన్యూ అధికారులు జి.సి.సి పెట్రోల్ బంక్ నిర్మాణానికి కేటాయించిన సర్వే నెంబర్ 281/1 లో గల భూమిని మంగళవారం మూడు జిల్లాల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ (రిటైల్) శ్రీనివాస్ పరిశీలించారు. జాతీయ రహదారి అధికారులు నుండి నొఅబ్జక్షన్ (ఏన్.ఓ.సి) సరిపికెట్ కావాలని అన్నారు.. జాతీయ రహదారి మేప్, సరిహద్దులతో ఉన్న స్థలాన్ని చూసారు. అనంతరం శ్రీనివాస్ ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఐ ఓ.సి పెట్రోల్ బంకులు అనకాపల్లి జిల్లాలో 40 బంకులు, అల్లూరిజిల్లా లోచింతపల్లి, పాడేరు, అరకులో మూడు బంకులు, వైజాగ్ రూరల్ లో గల 5 పెట్రోల్ బంకుల్లో రిటైల్ అమ్మకాలను తాను పర్యవేక్షణ చేస్తానని శ్రీనివాస్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి, జి.సి.సి మేనేజర్ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, వి.ఆర్.ఓ నానాజీ, సర్వేయర్ కొనా అప్పన్నరెడ్డి, జి.సి.సి. సిబ్బంది జుర్రా శ్రీనివాస్, కళింకోట బుచ్చిరాజు, వీరభద్రరావు పాల్గొన్నారు.

## కండ్రిగలో ప్రభుత్వ విప్ పర్యటన



కొత్తపేట అక్టోబర్ 11 (ప్రభాత వార్త) :ఖండ్రిగ గ్రామంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందడంతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖండ్రిగ గ్రామంలో 58 లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు .ఖండ్రిగ గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని .5 లక్షల రూపాయలతో పలివెల-ఖండ్రిగ సరిహద్దులో గల పంట కాలువపై నిర్మించిన కల్వర్టును. 8 లక్షల రూపాయలతో రీమోడలింగ్ చేసిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన. 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 7 ఎలక్ట్రిక్ స్థంబాల పనులకు . 3 లక్షల రూపాయలతో గ్రామంలో ఏర్పాటు చేయనున్న వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడిపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, ఎంపిపి మార్గాన గంగాధర్, గ్రామ సర్పంచ్ దునబోయిన నవదీప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి చేతివ్రాత పోటీల్లో కురసాల సిరి విజయం

### - అభినందనలు తెలియజేసిన పలువురు రాజకీయ ప్రముఖులు



కాకినాడ రూరల్, అక్టోబర్ 11,( ప్రభాతవార్త) ప్రతీ సంవత్సరం ఆగస్టు 11 న జరిపే ప్రపంచ కాలి గ్రఫీ చేతి వ్రాత దినోత్సవం సందర్భంగా, అజాదికా అమృత్ మహొత్సవ్ కార్యక్రమాలలో బాగంగా కాలి గ్రఫీ చేతి వ్రాత రాష్ట్ర స్థాయి పోటీల్లో కాలిగ్రఫీ చేతివ్రాత నిపుణుడు చంద్ర బృందం విజయం సాదించారు. విజయం సాదించిన వారిలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు కుమార్తె కురసాల సిరి కృష్ణ సంహిత ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలో పలు జిల్లాలకు చెందిన 12 మంది విజయం సాదించారు. వీరిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సత్కరించనున్నారు. కాకినాడ ఆకాష్ అకాడమీలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న కురసాల సిరి ఈ పోటీల్లో విజేతగా నిలవటంతో రూరల్ నియోజకవర్గంలో పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు, కురసాల కన్నబాబు అభిమానులు, అధికారులు అభినందనలు తెలిపారు.

## పౌష్టికాహారంతోనే తల్లి,బిడ్డ క్షేమం..



అంబాజీపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త : గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత సమస్యకు గురి కాకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని వైద్యాధికారులు వి.గౌతమి, కె.ఎల్. శ్రీనివాసరావులు సూచించారు. "ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం"లో భాగంగా అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గర్భిణీలకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా "నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్" చైర్మన్, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో 50 గర్భిణీలకు మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి చేతుల మీదుగా ఆరు రకాల పండ్లు, బిస్కెట్లు, చిక్కీ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగాబత్తుల రవికుమార్, స్టాలిన్ బాబు, మధుబాబు, కేశరపల్లి అవినాష్, బొరుసు భూషణం, వికాస్ లు పాల్గొన్నారు. అలాగే ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి జి.వి. గీతాంజలి గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ గర్భిణీలు వైద్యుల సూచనలు పాటించి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా సవరపు



అయినవిల్లి, అక్టోబర్ 11 ( ప్రభాత వార్త ) : అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎంపికైన శానపల్లిలంక గ్రామానికి చెందిన సవరపు శ్రీనివాస్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కడలి గౌరీ శంకర్, పంబల కృష్ణ ఆద్వర్యంలో దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు, అంబెద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి యస్.మూలపొలం గ్రామ సర్పంచ్ బొబ్బా ప్రబాత్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస్ కు పార్టీ అప్పగించిన బాద్యతను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పి.గన్నవరం నియోజకవర్గలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడున్ని గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చెయ్యడానికి నియోజకవర్గంలో ఉన్న మాదిగ సామాజికవర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి వారందరితో పార్టీకి ఓట్లువేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మతుకుమిల్లి జానకి రామ్, మాజీ సర్పంచ్ కొరిపల్లి రమాదేవీ శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు, పల్లి ఈశ్వరారవు , చెయ్యేటి నాగేంద్ర, మతుకుమిల్లి వీరబ్రహ్మేంద్ర చౌదరి, సుంకర నాగేశ్వరరావు, ర్యాలి సత్యనారాయణ, పెయ్యల నాగేంద్ర, కుంచే వెంకటేశ్వరరావు, మొర్త జనార్దన్, సవరపు హరికృష్ణ,ఆకుమర్తి కోటేశ్వరరావు, లంక పల్లపరాజు, తదితురులు పాల్గొన్నారు.

## అప్రోచ్ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి...

### సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు తాతకాపు



మామిడికుదురు. అక్టోబర్11 ప్రభాతవార్త : మామిడికుదురు మండలం పాసర్లపూడిలంక నుండి ఆదుర్రు వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్న బచ్చులబంద డ్రైన్ పై ఉన్న పురాతన వంతెన కూలిపోయే పరిస్థితిలో ఉందని,వంతెన పక్కన అప్రోచ్ రోడ్డు ప్రస్తుతం కూలిపోతుందని దానిని వెంటనే మరమ్మతులు చేయాలని మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు ఆడబాల తాతకాపు అధికారులను కోరారు. మంగళవారం ఆయన వంతెన, అప్రోచ్ రోడ్డు ను పరిశీలించారు. అప్రోచ్ రోడ్డు కూలిపోతున్నదని వెంటనే మరమ్మతులు చేయకపోతే కరవాక, ఆదుర్రు, మగటపల్లి, గోగన్నమఠం గ్రామాలకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## రైతులకు వ్యవసాయ అధికారుల విజ్ఞప్తి గోకవరం మండల ఏఓ రాజ రాజేశ్వరి



గోకవరం,. అక్టోబర్ 11 ప్రభాత.వార్త : మండల ప్రాంతంలో రైతులందరు ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలని, మీ దగ్గరలో ఉండే రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వేలిముద్రలు వేయాలని గోకవరం మండల వ్యవసాయ శాఖ అధికారిణి రాజ రాజేశ్వరి విజ్ఞప్తి చేస్తున్నారు.. పంట నమోదు తరువాత చివరి దశ అయిన ఈకేవైసీ ఖచ్చితంగా వేయాలని అన్నారు.. ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నామని, రైతులు త్వరగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు..లేకపోతే పంట నష్టం, పంటల రుణం, పంటల భీమా, కనీస మద్దతు ధర, సున్నా వడ్డీ, రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.. గ్రామాల్లో ఉన్న రైతులందరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు..

## విద్యుత్ బకాయిలు పూర్తిగా వసూలు తరువాతే సమస్యలు పరిష్కారం : ఎ డి. శ్రీనివాస్

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త విద్యుత్ సమస్యలపై వార్తలు వస్తున్న కథనాలపై ఏడి శ్రీనివాస్ ప్రభాతవార్తతో ఫోన్లో మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలోని విద్యుత్ బకాయిలు పూర్తయిన తర్వాత జంగిల్ క్లియరెన్స్, మెయింటెనెన్స్ పనులు చేస్తామని వివరించారు. సబ్ స్టేషన్ లో షిఫ్ట్ లైన్ మెన్లు , ప్రాంఛైజీ వర్కర్లు, రెగ్యులర్ సిబ్బంది, సచివాలయం గ్రేడ్ 2 లైన్ మెన్లను కూడా బిల్లులు వసూలుకు పనిచేస్తున్నారని అన్నారు. సచివాలయ గ్రేడ్ 2 లైన్ మెన్ లను కూడ అత్యవసరంగా షిఫ్ట్ లైన్ మెన్ లుగా వాడుకోవలసి వస్తుందని అన్నారు. సచివాలయ గ్రేడ్ 2 లైన్ మెన్లు స్థానికంగా నివాసం ఉండాలన్నారు. ఈ నెల 15 వ తేదీ తరువాత బిల్లులు వసూలు పూర్తయితే జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తామన్నారు.

## జంగారెడ్డిగూడెంలో జయప్రకాష్ నారాయణ్ జయంతి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త: లోక్ నాయక్ జయప్రకాష్ 121వ జయంతి వేడుకలు మంగళవారం జంగారెడ్డిగూడెం జేపీ సెంటర్‌లో జేపీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జయప్రకాష్ నారాయణ్ విగ్రహానికి పట్టణ ప్రముఖులు మల్లవరపు రంగారావు, బవిరిశెట్టి మురళీ, తూటికుంట సత్యనారాయణ, షేక్ ముస్తఫా, మల్లవరపు సత్యనారాయణ, పొదిలి ఫణిశర్మ, జేపీ యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేపీ యూత్ ప్రెసిడెంట్ పొదిలి ఫణిశర్మ అధ్యక్షతన జయంతి సభ జరిగింది. సభలో ప్రముఖులతో పాటు కార్యదర్శి కొండేటి నాగు జేపీ జీవిత విశేషాలను, జేపీ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం పట్టణంలోని ఆశ్రమాల్లోని అనాథ పిల్లలు, వికలాంగులకు, వృద్ధులకు భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు పొదిలి ఫణిశర్మ,



కొండేటి నాగు, వేములపూడి నాగరాజు, శివారెడ్డి, హరికృష్ణ, మండవల్లి రాంబాబు, గిడుతూరు సాయి, భద్రాచలం కుమార్, పితాని సురేష్, అగర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



టి. నర్సాపురం.,అక్టోబర్-11, ప్రభాతవార్త: మండలంలోని బండివారిగుడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా జరిగింది. బాలికలు తమ భవిష్యత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని, బాలికా సంరక్షణ, రక్షణకు ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని "విద్య బాలికలకు ఉన్న ఆయుధమని ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వైద్య సహాయకురాలు భాగ్యం, స్థానిక ఏఎన్‌ఎం సుశీల, అంగన్ వాడి టీచర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ధాన్య కొనుగోలుకు వాలంటీర్లకు అవగాహన సదస్సు



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 11 గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల లో వాలంటీర్ల ద్వారా రైతుల కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి తేమశాతం లేకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారి కోటగిరి మురళీకృష్ణ అన్నారు మంగళవారం లింగపాలెం రైతు భరోసా కేంద్రంలో వాలంటీర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు మిర్లర్లకు దళారులకు తావు లేకుండా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం టెక్నికల్ అసిస్టెంట్స్ మోహన్ బాబు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమం



జీలుగుమిల్లి, అక్టోబర్-11, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ధాన్యం కొనుగోలు పై రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు వాలంటీర్లకు పౌరసరపరాల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి గంగాధరం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ షేక్ కౌషర్ జహాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో గ్రేడింగ్ విధానం గురించి వివరించడం జరిగింది. ధాన్యం సేకరించేటప్పుడు తేమ 17% కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ధాన్యంలో మట్టి బెడ్డలు, రాళ్లు, తాలు గింజలు, రంగు మారిన గింజలు, తప్ప గింజలు, ఆకుల యొక్క వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగ తాయారు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య



పోడూరు, అక్టోబర్-11, ప్రభాతవార్త: తల్లి మందలించిందని కొడుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కొమ్ము చిక్కాల గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన సిర్రా ఇమ్మానుయేల్ (19) ఇదే గ్రామానికి చెందిన గొట్టుముక్కల సత్యనారాయణ రాజు కు చెందిన రొయ్యల చెరువుల వద్ద గత రెండేళ్లుగా పని పనిచేస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా ఇమ్మానుయేల్ చెప్పిన మాట వినకుండా అల్లరి చిల్లరగా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో తిరిగి ఇంటికి వచ్చిన (19) ఇమ్మానుయేల్ ను తల్లి మందలించింది. దీంతో ఇమ్మానుయేలు నేను చనిపోతే నీకు బాగుంటుందని ఇంటి నుండి వెళ్లి పోయి తిరిగి కృష్ణ వేణి ఇంటికి వచ్చి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సత్యనారాయణరాజు తెలిపారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు మరియు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నాగలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏఎస్సైగా పదోన్నతి పొందిన సత్యనారాయణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వై.సత్యనారాయణ మంగళవారం ఏఎస్సైగా పదోన్నతి పొందారు. వైఎస్ జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గత నాలుగేళ్ళుగా హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన ఎస్‌బీ స్పెషల్ బ్రాంచిలో పనిచేసి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఏఎస్సై సత్యనారాయణ, పలువురు పోలీసులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త: వైసీపీ యువ నేత, బూత్ మేనేజర్ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పి.రాజాగౌడ్ పుట్టిన రోజు వేడుకలు జంగారెడ్డిగూడెంలో మంగళవారం ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరి ఆధ్వర్యంలో పట్టణ నాయకులు, అభిమానుల సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా పలువురు రాష్ట్ర జిల్లా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాజా గౌడ్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొంది పలు సేవా కార్యక్రమాల ద్వారా పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు మండవల్లి సోంబాబు, పట్టణ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, మేడవరపు విద్యాసాగర్, రాపోలు భావనరుషి, చిప్పాడ చిన్న, పలువురు పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సి.ఎం. రావడంలేదు వైసిపి శ్రేణులను నిరుత్సాహపరిచిన వర్షం

నరసాపురం -ప్రభాతవార్త : వర్షం అనుకున్నంత పనిచేసింది. ఎంతకష్టపడినా తన సత్తా చూపించింది. జోరు వానలో కూడా కార్మికులు అధికార యంత్రాంగం నీరుకారుతున్నా పనిచేసినా వర్షం చివరకు వైసిపి శ్రేణులను నిరుత్సాహ పరిచింది. వాతావరణ మార్పులతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 14వ తేదీ పర్యటన వాయిదాపడింది. ఆయన ఆ రోజున నరసాపురం రావడంలేదు. దీపావళి ముందు ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని అయితే 19 లేదా 21 అని ప్రచారం జరుగుతోంది. పనులు మాత్రం ఆపకుండా నిర్విరామంగా చేస్తూనేవున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## నవంబర్ 2 న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను పంపిణీ : జేసీ




ప్రభాతవార్త-ఏలూరు : ఈ ఏడాది నవంబర్ 2వ తేదీన జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు చెప్పారు. మంగళవారం జిల్లాలో 81 గ్రామాల్లో చేపట్టి పూర్తిచేసిన భూ రీసర్వే రికార్డుల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ రైతులు, భూ యజమానుల శాశ్వత భూ హక్కు ప్రయోజనాలను దృశ్య రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వ్యవసాయం గ్రామకంఠం, సిరాస్తుల భూ రీ సర్వే చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో 81 గ్రామాల్లో పూర్తి చేసిన భూ రీ సర్వే రికార్డులను సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారుల సమక్షంలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు .ఈ పరిశీలనలో రైతుల పేరు, ఆధార్ నెంబర్, వయసు, మొబైల్ నెంబరు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా నాణ్యత గల రికార్డుల తో నవంబర్ 2 తేదీన భూ హక్కుపత్రాలను రైతులకు, భూ యజమానులకు అందజేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే వెంకటేశ్వరరావు, జిల్లాలోని ఆర్డీవోలు కె .పెంచల కిషోర్ రాజ్యలక్ష్మి, ఝాన్సీ రాణి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, వీఆర్వోలు, మండల సర్వేలు, సచివాలయ సర్వేలు హాజరయ్యారు.

## పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలి



వేలేరుపాడు, అక్టోబర్-11,ప్రభాతవార్త: సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నార్లవరం తిరుమలాపురం గ్రామ సచివాలయాల వద్ద పోలవరం ముంపు నిర్వాసితులను ఆదుకోవాలని పోలవరం ముంపు నిర్వాసితులు తో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ మాట్లాడుతూ కొత్తూరు పడమర మెట్టగూడెం , తూర్పు మెట్టగూడెం గ్రామాలను 41.15 కాంటూర్ లో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేయడం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఎల్ సర్వే రాళ్లను దాటి 41 పాయింట్ 15 , 45. పాయింట్ 72 అన్నీ లెక్కలను తారుమారు చేసి మండలం మొత్తం మెరక ప్రాంతాల్లో ఉన్న గ్రామాలు మొత్తం మునిగినవి అధికారుల లెక్కల ను రద్దు చేసి మండలం యూనిట్ గా తీసుకొని నిర్వాసితుల అందరికీ నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలాపురం గ్రామపంచాయతీ గ్రామాలైన కన్నయ్య గుట్ట తిరుమలాపురం గ్రామాలలో 90 మందికి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వారి వారి ఖాతాలో వేయలేదు వెంటనే ప్యాకేజీ ఇవ్వాలని 41.15 కాంటూర్ లో పరిహారం తీసుకున్న నిర్వాసితుల అందరికీ స్ట్రక్చర్ వ్యాల్యూ కుటుంబం వ్యక్తిగత ప్యాకేజీ కలిపి ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 45, 72 కాంటూరు. లో ఉన్న భూములను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల అందరికీ కటాఫ్ తేదీ లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని గతంలో లక్షా పదిహేను వేలు రూపాయలు తీసుకున్న రైతులకు ఎకరాకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు గడ్డల ముత్యాలరావు, పురెం. లక్ష్మయ్య డివిజన్ నాయకులు కాట్టం. వీరస్వామి కట్ట ముత్యాలరావు , నార్ల వరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ నార్ల వరం సర్పంచ్ మడి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు బాబురావు ఆశయాలను క్రిస్టియన్ యువత ఆదర్శంగా తీసుకోవాలి




పెనుమంట్ర ( తణుకు), అక్టోబర్ -10, ప్రభాతవార్త: సంఘ సేవకుడు,ఆల్ ఇండియా ఎస్ సి, ఎస్ టి, సి,మైనార్టీ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విక్టర్ బాబు , తండ్రి బొడ్డు సామ్యుల్ బాబు రావు ప్రథమ వర్థంతి సేవాస్తంబ్ కార్యాలయంలో జరిగింది. ఈ సభకు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు నేలపూడి జయరాజు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం ఎస్ సుకుమార్ మాట్లాడుతూ బాబురావు స్వగ్రామం భీమవరం గునుపూడి పోతులవారి పేటకు చెందిన వారు అయినా ఆయన భార్య శిరోమణి టీచర్ ఉద్యోగం నిమిత్తం పెనుగొండ లో ఆయన పాస్టర్ గా స్థిరపడ్డారని అన్నారు. 1965నుండి తణుకు తాలూకా పరిధిలో సైకిల్ మీద వచ్చి సువార్త సేవా చేసి ఎందరినో దేవుని సేవకులను తయారు చేసిన మహోన్నత వ్యక్తి బాబు రావు అని గుర్తు చేశారు .పేదప్రజలకు సహాయం అందించడంలో ప్రథమ స్థానంలో లో వుండేవారని అన్నారు. ఆయన ఆశయాలు ఆయన కుమారులకు వచ్చాయని ఆయనను నేటి క్రిస్టియన్ యూవత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండి ప్రసాద్,తాడిపర్తి వరప్రసాద్, తాడిపర్తి ప్రకాష్, నల్లి నాని, తదితరులు పాల్గొన్నారు. తొలిత బాబు రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం



టి.నర్సా పురం, అక్టోబర్-10, ప్రభాతవార్త: మండల కేంద్రం టి.నర్సాపురం లో మత్తు పదార్థాల వి నియోగం వల్ల వచ్చే దష్ఫలితాలపై కలిగే అనర్థాలను గురించి స్థానిక పోలీసులు పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో ప్రజలకు అవగహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పోక్సో చట్టం, డ్రగ్స్ మరియు నాటు సారాయి వాడడం వలన కలిగే దుష్పరిణామాలను గురించి వివరించి, గోడ పత్రికలు ద్వార అవగహన ను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ. నర్సాపురం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పోలీసు అధికారులు పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నంబర్‌వన్ కావాలి

నరసాపురం-ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలులో ఈ సార్వాపంటకు జిల్లా నంబర్‌వన్‌గా నిలవాలని ఇందుకు అవసరమైన పారదర్శకత పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి. మురళి అన్నారు. నూటికి నూరుశాతం ధాన్యం కొనుగోలుచేసి మొదటి స్థానంలోవుండాలని ఆ విధంగా కృషిచేయాలన్నారు. వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. స్వర్ణాంధ్ర కళాశాలలో జరిగిన కస్టోడియన్ అధికారులు వాలంటీర్లు టెక్నికల్ అసిస్టెంట్‌లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. పశ్చిమకు ధాన్యాగారంగా పేరుందని అందుకు తగ్గట్టుగా కొనుగోలుండాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర అందేలా చూడాలన్నారు. ధాన్యం సంచులివ్వడం ట్రాన్స్‌ఫోర్టు తదితర అంశాలపై చర్చించారు. రైతులకు షెడ్యూలు, కూపన్ జనరేషన్ రైతు భరోసా కేంద్రాల్లో చేయాలన్నారు. ఈకెవైసి ఈ క్రాప్ బుకింగ్ పూర్తిచేసిన రైతుల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని ఇందుకు అవసరమైన సమాచారం ఇచ్చి మిగతావారిని కూడా ఇందులో చేర్చాలన్నారు. సకాలంలో అమ్మిన ధాన్యానికి నగదు చెల్లించేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు స్వయంగా ఈకెవైసి ఈక్రాప్ బుకింగ్‌లను పూర్తిచేసారు. సివిల్ సప్లై అధికారి ఎన్ సరోజ, పి. శివరామప్రసాద్, రవి శంకర్, తహాశీల్దారు ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్ ఏలికలో 30 ఏళ్లు వెనక్కి షరీఫ్

నరసాపురం-ప్రభాతవార్త : జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ 30 ఏళ్లు వెనక్కిపోయిందని శాసనమండలి మాజీ చైర్మన్ దేశం పార్టీ ప్యాలెట్‌బ్యూరో సభ్యుడు ఎం.ఎ షరీఫ్ అన్నారు. కంసాలిబేతపూడి గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలి అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన పోతురాజు సత్యరాజు అధ్యక్షతన వైఎస్సార్ పార్టీ నుండి ఆ గ్రామ అధ్యక్షులు ముచ్చర్ల శ్రీనుతో పాటు ముచ్చర్ల కాసులు తదితరులు తెలుగుదేశంపార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కొత్తపల్లి మంగరాజు తదితరులు మాట్లాడారు.

# నవరత్నాలపై కళారూపాలు ప్రదర్శన

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన వైఎస్ఆర్ నవరత్నాల కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నవి ? లేనివి పరిశీలించడానికి ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ జానపద కళాకారులు ఎల్ఆర్.కృష్ణబాబు కళాబృందం ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు బృందాన్ని పలువురు అభినందించారు.



# కుక్కలు పడుతున్నాం...!

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో పట్టణ పరిధిలో ఉన్న కోతులను అటవీ శాఖ వారి సహకారంతో పట్టి దూరంగా తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. ఇళ్లల్లో పెంచుకునే కుక్కలకు టీకాలు వేయించి, మున్సిపాల్టీ అనుమతులు పొందిన పత్రాలు చూపించాలని, లేకుంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ భవానీప్రసాద్ తెలిపారు. పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.



# నేడు పోలవరం ఏఎంసీ పాలకవర్గ సమావేశం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కొయ్యలగూడెంలోని ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించనున్నామని ఏఎంసీ కార్యదర్శి (ఎఫ్ఏసీ) స్పెషల్ గ్రేడ్ పీవీఎస్ఎస్.సుబ్బరాజు తెలిపారు. ఈ మేరకు పాలకవర్గ సభ్యులకు అజెండా నోటీసులు పంపించామన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కరాటం సీతాదేవి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. పాలకవర్గం పదవీ కాలం ఈ నెల 15వ తేదితో ముగియనున్న సందర్భంగా బుధవారం జరిగే సమావేశమే ఈ పాలకవర్గానికి తుది సమావేశం. దీనిలో పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షిస్తారని తెలిసింది.

# రోటరీ అధ్యక్షుడిగా రొంగల ప్రసాద్ ఎంపిక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: రోటరీ క్లబ్ 2023-24 సేవా సంవత్సరానికి గాను జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కోకిల ఎంటర్‌ప్రైజెస్ అధినేత వ్యాపారవేత్త రొంగల దేవీప్రసాద్, 2024-25 సేవా సంవత్సరానికి గాను అధ్యక్షునిగా ప్రస్తుత కార్యదర్శి ఊడా రాంగోపాల్ (గోపీ)ని రోటరీ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. నూతనంగా రోటరీ అధ్యక్షుడిగా ఎంపికైన రొంగల ప్రసాద్, ఊడా రాంగోపాల్‌లను చార్టర్ సభ్యులు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్), చామర్తి శ్రీరాములు, గణిత ఆనందప్రసాద్, వెలివెల పెద్దిరాజు, కేఎల్ఎన్.ధనకుమార్, డాక్టర్ కొమ్మోజు వంశీకృష్ణ, కొమ్ముకూరి నాగేశ్వరరావు, లింగాల నాగేశ్వరరావు తదితరులు అభినందించారు. రొంగల ప్రసాద్ 2023 జులై 1 నుంచి ప్రారంభమై 2024 జూన్ 30వ తేది వరకు, ఊడా రాంగోపాల్ 2024 జులై 1 నుంచి 2025 జూన్ 30వ తేది వరకు క్లబ్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తారని దాకారపు కృష్ణ తెలిపారు.





# 22న టి.నర్సాపురంలో పామాయిల్ రైతుల సమావేశం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, వాటి పరిష్కారానికి ఈ నెల 22వ తేది మధ్యాహ్నం 2 గంటలకు టి.నర్సాపురంలోని కళ్యాణ మండపంలో పామాయిల్ రైతుల సమావేశం నిర్వహిస్తున్నామని పామాయిల్ రైతు సంఘం నాయకులు వామిశెట్టి హరిబాబు తెలిపారు. నవభారత్ జోన్ పరిధిలోని కొవ్వూరు, తాళ్ళపూడి, గోపాలపురం, కొయ్యలగూడెం, పోలవరం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, టి.నర్సాపురం మండలాలకు చెందిన పామాయిల్ రైతులందరూ ఈ సమావేశంలో పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశానికి నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన పామియిల్ రైతులు పాల్గొని సమస్యల పరిష్కారానికి, గిట్టుబాటు ధర తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హరిబాబు తెలిపారు.

# కోలుకుంటున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా హైదరాబాద్‌లోని ఏఐజీ ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగిన స్వల్ప శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఎలీజాను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో జంగారెడ్డిగూడెం మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు కలిసి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. హరిబాబు వెంట నాయకులు సత్రం శ్రీరామ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ తాను స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనలతో ఏఐజీ ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. సీఎంవో ఆఫీస్ నుంచి ఆసుపత్రికి సమాచారం అందిందని తెలిపారు. సోమవారం సాయంత్రం తనను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారన్నారు. తన ఆరోగ్యం గురించి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆరా తీశారన్నారు. తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే ఎలీజా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను మరొక పర్యాయం ఆసుపత్రికి వైద్య పరీక్షలకు వెళ్ళవలసి ఉందని, ఆ పరీక్షలు అయిన వెంటనే ఈ నెల 15, 16వ తేదిల్లో జంగారెడ్డిగూడెం వచ్చి విశ్రాంతి తీసుకుంటానన్నారు. తన ఆరోగ్యం మెరుగుపడాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు



# ప్రమాద భరితం గా సీసీ రోడ్ పై గొయ్యి



తాళ్లపూడి అక్టోబర్ 11 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన తాళ్లపూడి వీధి లోని సిమెంట్ రోడ్ పై పడ్డ గొయ్యి ప్రమాదం భరితంగా ఉంది. ఈ దారి లో ఉన్న ఓ ఇంటి నుండి వెళ్లిన డ్రైన్ పైప్ లు కారణంగా ఈ గొయ్యి పడ్డట్లు సమాచారం . ఈ దారి లో నిత్యం వాహనాల, ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. చీకటి సమయం లో అయితే కచ్చితం గా ప్రమాదం తప్పదు. 10 రోజులుగా ఈ గొయ్యి పాదచారులు కలవరపరుస్తోంది.

# అమరావతి రైతుల మహా పాదయాత్రను జయప్రదం చేయండి
## టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు

నిడదవోలు అక్టోబర్ -11 ప్రభాతవార్త : అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని డిమాండ్ చేస్తూ అమరావతి నుండి అరసవెల్లి వరకు అమరావతి రైతాంగం నిర్వహిస్తున్న మహా పాదయాత్రను నిడదవోలు నియోజకవర్గం లోను నిడదవోలు పట్టణంలో విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతి ఉద్యమానికి తమ సంఘీభావం తెలపాలని తెలుగుదేశం పార్టీ నిడదవోలు పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తెలిపారు. 12 వ తేదీ రాత్రికి నిడదవోలు నియోజకవర్గం లోకి పాదయాత్ర ప్రవేశిస్తుందని 13వ తేదీ ఉదయం ప్రారంభమై సాయంత్రానికి మునిపల్లె చేరుతుందని 14వ తేదీ ఉదయం మునిపల్లి నుండి ప్రారంభమై డి ముప్పవరం సమస్య గూడెం మీదగా ఓవర్ బ్రిడ్జి నుండి నిడదవోలు పట్టణంలోకి చేరుతుందని గణేష్ చౌక్ సెంటర్ నుండి పంగిడి రోడ్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు పాదయాత్ర సాగుతుందని ఆయన తెలిపారు .అమరావతిలో రాజధాని ఏర్పాటుకు వేలాది ఎకరాలు ఇచ్చిన రైతాంగం నేడు అమరావతిని కాపాడుకునేందుకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్రను ప్రజలందరూ తమ సంఘీభావం తెలపాలని ఆయన కోరారు .



# నిడదవోలులో మూడు రాజధానులకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

నిడదవోలు అక్టోబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటుకు మద్దతుగా రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జి .శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్రంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలని యోచనతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు ప్రాంతాలలో మూడు రాజధానుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మూడు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో సంఘీభావం పెరుగుతుందని ఆయన అన్నారు .దీనిని చూసి ఓర్వలేని టిడిపి నేతలు అమరావతి రైతుల పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారని ప్రజలందరూ దీనిని గమనిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ వికేంద్రీకరణకు తమ మద్దతు తెలపాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ నాయకులు కార్యకర్తలు పలు సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూత పడ్డ మద్యం షాప్ తెరిపించండి

తాళ్లపూడి అక్టోబర్11 (ప్రభాత వార్త): తమ గ్రామం లో ప్రభుత్వ మద్యం షాప్ ను తెరిపించాలంటూ మండలం లోని పెద్దేవం పరిసర గ్రామాల మద్య పాన ప్రియులు కోరుతున్నారు. పెద్దేవం లో ప్రభుత్వం నిర్వహిస్తోన్న షాప్ నిర్వహణ పై గతం నుంచి అనేక ఆరోపణ లు ఉండగా షాప్ వారం రోజులుగా మూత పడి ఉంది. భారీగా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చుట్టుప్రక్కల రావురూపాడు, పెద్దేవం శివారు చిడిపి, బల్లిపాడు, తిరుగుడు మెట్ట గ్రామాల కొరకు ఈ షాప్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా రోజుకు లక్ష రూపాలు కు పైగా అమ్మకాలు సాగేవి. హఠాత్తుగా షాప్ ను మూసివేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయం లో మందు బాబులు బెల్ట్ షాప్ లను ఆశ్రయించాల్సిన అవకాశం ఇస్తున్నారన్న ఆరోపణ విన వస్తోంది. బెల్ట్ షాప్ లు వద్దు ప్రభుత్వ దుకాణం తెరవాలని మద్యపాన ప్రియులు కోరుతున్నారు.




# ఉచిత డెంటల్ క్యాంపు

పెనుమంట్ర, అక్టోబర్ -11, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలకు, బోధ నేతర సిబ్బందికి, విద్యార్థులకు, శ్రామికులకు తణుకు కు చెందిన డా.నార్లాస్ డెంటల్ క్లినిక్ సహకారంతో ఉచిత డెంటల్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరిశోధనా స్థానం సహాయ సంచాలకులు డా. జోగి నాయుడు మాట్లాడుతూ .ప్రతి ఒక్కరికి దంత సంరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డా.నార్ల సుషీల్ సౌజన్యంతో దంతాల ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దంతాల ఆరోగ్యం పైనే మన జీర్ణక్రియ ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ హెచ్ ఎస్ వంటి .సౌకర్యంతో ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపారు.అనంతరం పరిశోధన స్థానంలో పనిచేస్తున్న అందరికీ ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా మానుకొండ శ్రీనివాస్. డా.ఆనంద్ కుమార్, నార్లాస్ డెంటల్ క్లినిక్ ప్రతినిధి నాని పాల్గొనగా, 112 మందికి దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది.



# నరసాపురం తెరపై సర్కారు ఇంజనీరింగ్ కళాశాల

నరసాపురం-ప్రభాతవార్త : నరసాపురంలో నెలకొల్పాల్సిన మెడికల్ కళాశాల పాలకొల్లు నియోజకవర్గానికి పోయింది. న్యాయంగా నరసాపురానికి రావల్సిన జిల్లా భీమవరానికి పోయింది. ఈ అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించిందో ఏమోగానీ కొత్తగా తెరపైకి సర్కారు ఇంజనీరింగ్ కళాశాలను తెచ్చింది. అక్వా యూనివర్శిటీ కోసం సరిపల్లి శివారు లిఖితపూడి బోర్డర్‌లో శాఖరించిన య.46-11 ఎకరాల భూమిలో జెఎన్‌టియుసి ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పేందుకు సూచన ప్రాయంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థల పరిశీలనను జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి. మురళి మంగళవారం పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేసారు. ఇంతవరకు అధికారిక ప్రకటన మాత్రం విడుదలకాలేదు. కంసాలిబేతపూడి ఫైనల్ రీసర్వే రికార్డును జెసి పరిశీలించారు. మిగతా గ్రామాల్లో రీసర్వే ఏ మేరకు జరిగిందీ ఎప్పటికి పూర్తిచేస్తారు తదితర విషయాలను కూడా రెవెన్యూ సిబ్బందితో ఆయన చరి&ంఎచచారు. ఏఓ ఏడిద శ్రీనివాస్, తహాశీల్దారు ఎస్.ఎం. ఫాజిల్, ఎంపిడివో ఎన్‌విఎస్ ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# జనసేన మండల అధ్యక్షునిగా ఆకన

నరసాపురం-ప్రభాతవార్త : నరసాపురం మండలానికి జనసేన మండల అధ్యక్షునిగా ఆకన చంద్రశేఖర శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు బొమ్మిడి నాయకర్ ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా యడ్లపల్లి మహేష్, కవురు సత్యనారాయణ, గునిశెట్టి మూలాస్వామి, కొట్టు రాజశేఖర్, కొట్టు నరసింహబాబ్జి, మైల నాగరాజులను నియమించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా పులపర్తి రాంబాబు, రావూరి సురేష్, తిరుమాని దావీదురాజు, పొన్నమండ ముత్యాలరాజు, వడ్డి ఆదినారాయణ, గుమ్మళ్ల శ్రీనులను నియమించారు. అధికార ప్రతినిధిగా చామకూరి సుబ్రహ్మణ్యంను నియమించారు.

## జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల కు సర్పంచ్ గడ్డం సుధా ఫిర్యాదు.

ఆత్రేయపురం, అక్టోబర్ 11( ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు అధికార పార్టీ నాయకులు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామ సర్పంచ్ గడ్డం సుధా మంగళవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు సొంత స్థలం లో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలని తీవ్ర వత్తిడి చేస్తున్నట్లు ఆమె ఆరోపించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సమావేశంలో గ్రామస్తులు కోరిన పనులు పక్కనపెట్టి, గ్రామ కార్యదర్శి సహకారంతో అధికార పార్టీ నాయకుని సొంత స్థలంలో పనులు చేయడానికి దొడ్డిదారిన తీర్మానం చేయడం సమంజసం కాదన్నారు. దళిత వర్గానికి చెందిన సర్పంచి అయినందున ఇలా వివిధ రకాలుగా వేధింపులకు గురిచేస్తూ న్నారని దీనిపై



సమగ్రమైన విచారణను నిర్వహించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాల్సిందిగా సర్పంచ్ గడ్డం సుధా కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ )ఉన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం సమర్పించడంతోపాటు పత్రికలు, మీడియాకు వివరాలు అందజేశారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన రెండు రోజుల శిక్షణ

రావులపాలెం, అక్టోబరు 11 (ప్రభాతవార్త) : రావులపాలెం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం మండలాల్లోని ప్రభుత్వ హైస్కూళ్ళలో 9వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా మండల విద్యాశాఖాధికారి ఎం. హరి ప్రసాద్ రిసోర్స్ పర్సన్లుగా ఎన్. సూరిబాబు, ఆర్. రామకృష్ణమూర్తి, టి. శ్రీనివాసరావులు వ్యవహరించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ కోర్స్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షగా కార్యక్రమం విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి, ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ప్రదర్శించడానికి, విద్యార్థులల్లోని అక్షరాస్యత భావనలను, నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఎం. సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు కొరత కంపుకొడుతూన్న గ్రామాలు.

సీతానగరం అక్టోబర్ 11 ప్రభాతవార్త : మండలంలో పారిశుధ్యం అద్వాన్నంగా ఉంది. పంచాయతీల్లో కార్యదర్శులు కొరతతో పారిశుధ్యం అద్వాన్నంగా మారి గ్రామాలు కంపుకొడుతున్నాయి. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన ప్రజలకు మౌలిక సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత మెరుగైన వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. మండల ప్రజలకు కనీసం త్రాగునీరు అందించలేకపోతూన్న పరిస్థితి ఏర్పడింది. 20 సచివలయాలు 21 పంచాయతీలు ఉన్న మండలంలో ప్రజలకు సేవలు అందించేందుకు 170మంది ఉద్యోగులు పనిచేస్తూన్నా ప్రజలకు కనీస సౌకర్యాలు అందడంలేదు. దీనికి కారణం పంచాయతీలను పర్యవేక్షించే విస్తరణ అధికారి (ఈఓపీఆర్డి) లేకపోవడం, 9గ్రామాలకు పురుషోత్తపట్నం, వంగలపూడి, చినకొండేపూడి, నాగంపల్లి, రఘుదేవపురం, రాపాక, నల్గొండ, చీపురుపల్లి, ముగ్గళ్ల గ్రామాలకు కార్యదర్సులు లేకపోవడంతో పంచాయతీ వ్యవస్థ అద్వాన్నంగా తయ్యారయింది. గ్రామాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. పంచాయతీ రోడ్లు బురదతో నిండిపోయి కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి మండల వ్యాప్తంగా నెలకొంది. 21పంచాయతీల్లో 8గ్రామాలకు కార్యదర్సులు వున్నా అక్కడకూడా ఏమాత్రం మెరుగైన పరిస్థితులు లేవు. అనేక చోట్ల



జానియర్ అసిస్టెంట్లను ఇంచార్జ్ లుగా వేశారంటే పరిస్థితి ఎంత అద్వాన్నంగా ఉందో అర్దంచేసుకోవచ్చు. అనేక చోట్ల త్రాగునీరు కుళాయిల నుంచీ లీక్ అవుతూ తిరిగి అదే గొట్టాల నుంచీ త్రాగునీరు సరఫరా జరుగుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తూంది. మండలంలో 71వేల మందికి పైగా జనాభా ఉన్న మండలంలో ప్రజలకు సేవలందించేందుకు 150మందికిపైగా సిబ్బంది 340మంది వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనలోమాత్రం వెనుకబడే వున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల కనీస సౌకర్యాలపై దృష్టిపెట్టాలని మండల ప్రజలు కోరుతూన్నారు.

## సత్యదేముని దర్శించుకున్న సినీ హీరో మంచు విష్ణు

అన్నవరం అక్టోబర్ 11 ప్రభాతవార్త :ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం హీరో ,మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచు విష్ణు రత్నగిరికి విచ్చేశారు. ఆయనకు ముందుగా దేవస్థానం ఏ ఈఓ కొండలరావు ఆలయ మర్యాదలతోస్వాగతం పలికారు.అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం అధికారులు ప్రసాదం అందజేశారు.ఈయన వెంట ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ,హాస్య నటుడు చమ్మక్ చంద్ర,పలువులు జూనియర్ నటులు ఉన్నారు. దేవస్థానం సూపర్డెంట్ రమణ, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం ఇళ్ళ సర్వేకు సహకరించిన నేతలందరికి కృతజ్ఞతలు

వి. ఆర్. పురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త : పోలవరం ప్రాజక్ట్ నిర్మాణంతో, ముంపుకు గురవుతున్న తమ గ్రామాన్ని, అనుకున్న దానికంటే ముందుగానే సర్వే నిర్వహించెందుకు కృషిచేసిన ఎం ఎల్ సి అనంతబాబు, ఎం ఎల్ ఎ నాగులపల్లి ధనలక్ష్మిలకు వి. ఆర్. పురం బిసి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు బిసి కాలనీలో, స్థానిక సర్పంచ్ సోడి నరసమ్మ, ఉప సర్పంచ్ కోట్ల శ్రీనివాస్, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ, సుమన్ లు అభినంధన సభ ఏర్పాటు చేశారు. సభలో పాల్గోన్న బిసి కాలనీ ప్రజలు పోలవరం ముంపు సర్వే



విషయమై, తమ గ్రామంలో సకాలంలో సర్వే నిర్వహించెందుకు కృషిచేసిన నాయకులు, అధికారులకు ప్రత్యేక అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైసిపి నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రోజూ 3,500 మందికి ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేయాలి...ఎ.పి.డి భాగ్యారావు.

రాజవొమ్మంగి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : మండలంలో ప్రతీరోజు 3,500 మందికి ఉపాధి హామీ పనుల కల్పన లక్ష్యంగా పనిచేయాలని అడ్డతీగల క్లస్టర్ ఎ.పి.డి భాగ్యారావు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం ఉపాధిహామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుతో ఇంఛార్జి ఎ.పి.ఓ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఎ.పి.డి భాగ్యరావు మాట్లాడుతూ గతంలో పనులు పూర్తి అవ్వాలన్నారు. వంద రోజుల పని కల్పించాలన్నారు. ప్రతీ పనిని ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాజావొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలంలో 502 మంది వంద రోజులు పూర్తి చేసుకున్నారని అన్నారు. మూడు మండలాల్లో 35 వేల జాబ్ కార్డులు ఉన్నాయని, మూడు మండలాల్లో కలిపి రోజుకు 3,300 మంది పనికి వస్తున్నారని తెలిపారు. మూడు మండలాల్లో 288



ఎకరాల్లో ఈ ఏడాది జీడిమామిడి తోటలను ఉపాది హామీ ద్వారా చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఏ.పి.ఓ నాగరాజు,టి.ఏ లు లక్ష్మమ్మ, సుబ్బారెడ్డి, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గోదారమ్మ ఆగ్రహానికి గురవుతున్న లంక భూములు



అయినవిల్లి, అక్టోబర్ 11 ( ప్రభాత వార్త ) : గోదావరి నదికి ఇటీవల కాలంలో తరచుగా సంభవించిన భారీ వరదల కారణంగా చిరులు పండించే లంక భూములు గోదారమ్మ ఆగ్రహానికి గురవుతున్నాయి. ఆ భూములను నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు జీవన ఆధారం లేకుండా పోతున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం పొట్టిలంక , సానపల్లిలంక , ఎలకలలంక గ్రామాలలో ఇప్పటికె వందలాది ఎకరాల లంక భూములు ఈ గోదావరిలో కొట్టుకుపోయాయి. ఇప్పుడు మిగిలిన భూములు అంద అందలుగా జారి నదీ గర్భంలో కలిసి పోతున్నాయి. ఈరోజు ఉన్న భూమి తెల్లారేసరికి ఉంటుందో లేదో తెలియని అయోమయ పరిస్థితి. అలాగని ఇవేమీ పనికిరాని బీడు భూములు కాదు. ఎకరం రూ. 70 నుంచి రూ. 80 లక్షల పలుకుతున్న ఈ ప్రాంతంలోని భూములు ఇలా గోదాట్లో కలిసిపోవడంతో ఆ భూ యజమానులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఈ ఏడాది మునిపెన్నడూ లేని విధంగా మూడుసార్లు వరదలు వచ్చాయి. ఈ వరద నీటి ప్రవాహానికి ఈ మూడు గ్రామాలలోనే సుమారు రెండు వందల ఎకరాలు కొట్టుకుపోయాయి.రూ. 140 కోట్ల నష్టం మిగిల్చాయి. ఈ ఒక్క ఏడాదిలో సంభవించిన నష్టంలో పదోవంతు అంటే రూ. 14 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తే కోతకు గురవుతున్న ప్రాంతాల్లో గ్రోయన్స్ నిర్మించి భూములను కాపాడుకోవచ్చని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు.1986 నుంచి ఇప్పటివరకు ఈ మూడు గ్రామాలలోనే సుమారు 200 ఎకరాలు నదీ కోతకు గురయ్యాయి. రికార్డులలో తప్ప అక్కడ భూములు కనిపించవు. ఒక్కొక్క రైతుకు 50 సెంట్లు మించి ఉండవు. పొట్టిలంక గ్రామానికి ఎదురుగా ఉన్న ప్రాంతంలో గ్రోయిన్స్ , రివెట్మెంట్ అప్పట్లో నిర్మించడంతో అప్పటినుంచి ఆ ప్రాంతంలో కోతకు అవకాశం లేకుండా పోయింది. కానీ ఈ గ్రోయిన్స్ నిర్మించిన ఎగువ , దిగువ ప్రాంతాల్లో కోతకు గురవుతూ ప్రతి ఏటా కోట్లాది రూపాయల విలువైన భూములు కొట్టుకుపోతున్నాయి. ఈ భూముల్లో పండని పంట ఉండదు. అన్ని రకాల కూరగాయలు , కొబ్బరి , వాణిజ్య పంటలు సాగవుతాయి. ఇలాంటి భూములు కళ్ళముందే కొట్టుకుపోతుంటే ఆ రైతుల ఆవేదనకు అంతులేకుండా పోతుంది. ఈ విషయాన్ని గుర్తించిన పి .గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు గ్రోయిన్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయితే అందుకు సంబంధించిన నిధులు ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. వచ్చే వరదలు ( 2023 ) నాటికైనా ఈ ప్రాంతాలలో గ్రోయన్స్ నిర్మించి ఆదుకోవాలని ఆ ప్రాంత రైతులు , ప్రజలు కోరుతున్నారు. మరికొంత కాలం ఇలాగే ఈ లంక భూములు కోతకు గురైతే పొట్టిలంక , సానపల్లిలంక , ఎలుకలలంక గ్రామాల ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ విషయాలను గ్రహించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ

గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త): గండేపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో సద్గురు మూర్తి ఆధ్యర్యంలో రైతుభరోసా కేంద్రాలకు ఒక్కరు చొప్పున అనుసంధానం చేసిన గ్రామ వాలంటీర్లు కి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఉద్దేశం తో ఏర్పాటు చేసి విత్తనం నుండి విక్రయం దాకా రైతుకు వెన్నుదన్నుగా ఉండాలనే లక్ష్యంతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. . విఏఏ జాన్ క్రిష్టోఫర్ రైతు భరోసా కేంద్రాల లోని కియెస్కు, స్మార్ట్ టీవీ, లైబ్రరీ పై వాటిని ఉపయోగించే విధానం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విఏఏ అంజలి, రైతు భరోసా కేంద్రం వాలంటీర్లు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో మెటల్ కు కొండను అధికారులు పరిశీలన

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త : 516 ఈ జాతీయ రహదారి నిర్మాణపనులకు అవసరమైన మెటల్ కోసం జడ్డంగి..అమినాబాద్ గ్రామానికి వెళ్లే ఆర్.అండ్.బి రహదారి ప్రక్కనే జడ్డంగి గ్రామశివారున ఉన్న కొండను రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా సోమవారం పరిశీలించారు. రెవెన్యూ శాఖకు చెందిన కొండ అని రేంజర్ మడకం అబ్బాయిదొర అన్నారు. కొండ విస్తీర్ణం 2.5 హెక్టార్లని తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు ప్రకారం పరిశీలించమని ఇరువురు అధికారులు అన్నారు. మైనింగ్ శాఖకు నివేదికను పంపుతామని తహసీల్దార్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి, రేంజర్ అబ్బాయిదొర, డిప్యూటీ



తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి.ఎస్.ఎన్ మూర్తి, అప్పారావు, విఆర్వో సీతారపు నానాజీ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, వడుగుల రాంబాబు పాల్గొన్నారు..

## బాదితకుటుంబానికి ఆర్థిక చేయూత

అమలాపురం, అక్టోబరు11,ప్రభాతవార్త : అమలాపురం నడిపూడి కి చెందిన దళిత వీర మహిళ మందా సూర్యవతి ఇల్లు కోల్పోయి నిరాశ్రయురాలు అవడంతో స్థానిక జనసైనికుల సహకారంతో ఇల్లు మరమ్మతు చేయించుకోవడానికి నియోజకవర్గ ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు చేతుల మీదుగా కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న నడిపూడి గ్రామ జనసైనికులు దళిత మహిళ మహిళ ఇంటి మరమ్మతులకు ఆర్థిక సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని జనసైనికులు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తారు అని అన్నారు. అదేవిధంగా పార్టీ తరఫున మరికొంత సహాయం అందించడానికి తమవంతు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి మహదశ నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి చిక్కాల



సతీష్ ,సహాయ కార్యదర్శి చిక్కం భీముడు,సీనియర్ నాయకులు సుధా చిన్నా ,ఆకుల బుజ్జి,కుంపట్ల వెంకట రమేష్,సత్తి శ్రీనివాస్,గొర్తి పవన్, తదితరులు పాల్గొన్నారు

## విద్యారక్షణతోనే బాలికల ఉన్నత స్థితి

గండేపల్లి అక్టోబర్ 11 (ప్రభాతవార్త): బాలికలకు ఉన్నత విద్య రక్షణ కల్పించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అంగన్వాడీ సూపర్వైజర్ నాగ పార్వతి పేర్కొన్నారు. మండలంలో గల పాఠశాలల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం మురారి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మండల పరిధి తాళ్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో కిషోర్ బాలికలను ఉద్దేశించే అంగన్వాడి కార్యకర్త వై వెంకటలక్ష్మి మాట్లాడుతూ 2008వ సంవత్సరం నుండి అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా అక్రమాలు అత్యాచారాలు నిరోధించడం కోసం ప్రవేశపెట్టారన్నారు అయినప్పటికీ ప్రయోజనం కనబడడం లేదని ఇంకా కిషోర్ బాలికలు మహిళలు ఏదో ఒకచోట అక్రమాలకు అత్యాచారాలకు గురవుతూనే ఉన్నారన్నారు. ప్రతి బాలిక మహిళ సేఫ్ సెక్యూరిటీ ఉంటే విధంగా



చూసుకుంటే ఇటువంటి సమస్యల నుండి పరిష్కరించుకోవచ్చునని ఆమె అన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా కిషోర్ బాలికలు తల్లిదండ్రులు పెద్దలు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టకుండా వారి బాటలో నడవాలని తద్వారా సమస్యల పరిష్కారం తీసుకోగల ధైర్యం తెలివి లభ్యం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చిన్నారి ఉపాధ్యాయులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps